18 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
శుక్రవారం | 11 ఏప్రిల్ 2025 | పేజీలు 14

# మద్యపానంలో వేలకోట్లు దోచుకున్నారు..

## - మద్యం డిపోను ప్రారంభించిన మంత్రులు కొల్లు రవీంద్ర, సవితమ్మ



గోరంట్ల, మేజర్ న్యూస్ : సపూర్ణ మద్యపానం నిషేధం అన్న హామీ తో అధికారంలోనికి వచ్చిన గత వై కా పా ప్రభుత్వం వేలకోట్లు దోచుకున్నారని మంత్రులు కొల్లు రవీంద్ర సవితమ్మ అన్నారు. మండల పరిధిలోని పలాసముద్రం నూతన నంగా నిర్మించిన మద్యం డిపోను రాష్ట్ర ఎక్సయిజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ లు ప్రారంభించారు. ఈ సందర్బంగా మంత్రి రవీంద్ర మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలు రాష్టంలో అరాచకం తాండవించిందాని, అన్ని వ్యవస్థలు నాశనం చేసి ఇప్పుడు బయటకొచ్చి నీతులు మాట్లాడుతున్నారు. సిగ్గు చేటు అని అయన విమర్శించారు. గతంలో ఆల్కహాల్ మాత్రమే పరీక్షించారు. కానీ నేడు 13 రకాల పరీక్షలు చేసిన తరవాతే షాపులకు తరలిస్తున్నామని, అన్ని బ్రాండ్స్ అందుబాటులో

మిగతా 2లో

# ఊరూరా గొలుసు దుకాణాలు...

- పట్టించుకోని అబ్కారీ అధికారులు
- ప్రభుత్వ నిబంధనలు గాలికి వదిలేశారు
- అనధికార పర్మిట్ గదులు ఏర్పాటు




ఉరవకొండ, మేజర్ న్యూస్ : ఉరవకొండ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో మద్యం అమ్మకాలు దొడ్డిదారిన నడుస్తున్నాయి. లైసెన్స్ దుకాణదారులు ప్రభుత్వ నిబంధనలు గాలికి వదిలేసి ఇష్టారాజ్యంగా విక్రయాలు జరుగుతున్నా ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడం లేదు. ఎక్కడ బెల్ట్ షాపులు ఉండకూడదన్న కూటమి ప్రభుత్వ అధినేత ఆదేశాలను అబ్కారీ అధికారులు బేఖాతరు చేస్తున్నారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో నాసిరకం మద్యంతో పాటు, అత్యధిక ధరలకు విక్రయించి ప్రజల ప్రాణాలను హరించేస్తున్నారని అప్పటి ప్రతిపక్ష తెదేపా కన్నెర్ర చేసింది. వారితో పోల్చితే తాము వారికి తక్కువ కాదన్న చందంగా అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వ నేతలు మద్యం అమ్మకాల్లో అవకతవకలకు పాల్పడుతున్నారు. మమ్మల్ని అడిగే వారు లేరన్న దుస్సాహసంతో

మిగతా 2లో

# దందా నాయక్!




- ఆ అవినీతి అధికారికి ఉన్నతాధికారులు బాంచన్
- కళ్ళముందే మోసాలు కనికరం చూపుతున్న ఆ శాఖ జిల్లా అధికారి
- ఇవిగో సికెపల్లి సబ్ రిజిస్ట్రార్ మరికొన్ని మోసాలు (కథనం- 4)

**ఉమ్మడి అనంతపురం, మేజర్ న్యూస్ (నెట్వర్క్ ) :** నిండా మునిగిన వ్యక్తికి చలి ఏముంది. కాసు కార్యం వెలగబెట్టేందుకు నిజాయితీ అధికారులకు సైతం ఆ.. నీళ్లు తాపేందుకు సునీల్ ఉన్నాడుగా. ఇక కార్యాలయంలో మొత్తం ఆ అక్రమ రిజిస్ట్రేషన్లకు " కీ " లేడినే. స్వామి కార్యం కార్యాలయం లోపల వెలుపల అన్ని కార్యాలు వెలగబెట్టే గురుతర బాధ్యత వారిద్దరిదే. ఇప్పటికే ఎన్నో అక్రమ రిజిస్ట్రేషన్ల కు సంబంధించిన ఆధారాలతో పాటు "మేజర్ న్యూస్" ఉన్నతంగా ఉన్నత అధికారులకు, ఆ జిల్లా ఆ ప్రాంతపు ప్రజలందరికీ తెలిసేలా వరుసగా మార్చి 24 న "శ్రీరాములు శఠగోపం," మార్చి 26న "రామ రామ రమణ రమణ," ఏప్రిల్ 6న "జ"మిల్ "గయా" అంటూ కథనాలు ప్రచురించాము. అయితే ఉన్నతంగా ఉన్నతాధికారులు , నిఘా దర్యాప్తు సంస్థలు, ఆ శాఖ జిల్లా అధికారి సైతం అటువైపు దృష్టి పెట్టకుండా మౌనంగా ఉండడం పై ఎన్నో వారందరిపై కూడా బహిరంగ విమర్శలు వ్యక్తం అయ్యాయి. చర్యలు తీసుకొని ఆ అధికారులంతా ఈ దందా నాయక్ అవినీతిలోని వెంగిలి మెతుకుల కోసం బాంచన్ వ్యవహారాలు చేస్తున్నారని అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా

మిగతా 4లో




# ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో

# స్వచ్ఛ ఆంధ్రకు తూట్లు.!

- మంత్రి పర్యటన ముగిసిన తరువాత ఆసుపత్రిలో గలీజ్ గలీజ్
- పట్టించుకోని ఉన్నతాధికారులు - కుక్కల బెడతతో తీవ్ర అవస్థలు
- కార్యాలయం వదలని వైనంతో ఆసుపత్రి గబ్బు గబ్బు



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్‌కు తూట్లు పొడుస్తున్నారు. మంగళవారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పర్యటించిన రెండవ రోజు ఆసుపత్రి ప్రాంగణంలో చెత్తాచెదారం పేరుకుపోయి అత్యంత దౌర్భాగ్యంగా తయారైంది. ఆసుపత్రిలో కాలు పెట్టగానే పక్కనే ఉన్న గైనిక్ షెడ్ ప్రాంగణంలో అత్యంత చెత్తతో పేరుకుపోయిన కుళ్ళిన చెత్త దర్శనమిస్తోంది. కనీసం అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొందని తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

మిగతా 2లో

# డ్రోన్ కెమెరాలను నేరాల నియంత్రణలో విస్తృతంగా వినియోగించండి : ఎస్పీ

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలోని పోలీసు అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశం జిల్లా ఎస్పీ నిర్వహించారు. జిల్లాలో నమోదైన గ్రేవ్, నాన్ గ్రేవ్, అస్తి సంబంధిత నేరాలు ఇతర కేసుల నమోదు, చేధనల గురించి సర్కిల్ వారీగా పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించి, సీడీ ఫైల్స్ క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది. జిల్లాలో పెండింగ్ లో ఉన్న గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులు, హత్య కేసులు, పోక్సో రేప్ కేసులు, డెకాయిటి, రాబరీ, ప్రాపర్టీ, వాహనాలు దొంగతనం, మిస్సింగ్, చీటింగ్ కేసులు, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు, 174 కేసులు, ఎన్‌ఫోర్స్‌మెంట్ వర్క్, పెండింగ్ కేసులలో దర్యాప్తు, రికవరీల గురించి సర్కిల్ వారీగా పోలీస్ అధికారులతో ఎస్పీ సమీక్ష నిర్వహించారు. కేసుల ఛేదింపునకు పరిష్కారానికి, నేర నియంత్రణకు దోహదం చేసే పలు సూచనలు మరియు మెళకువలను అధికారులకు దిశా నిర్దేశాలు చేశారు. జిల్లాలోని పోలీసు స్టేషన్లలో నమోదవుతున్న కేసుల దర్యాప్తు పురోగతిని ఎప్పటికప్పుడు సి.సి.టి.ఎన్.ఎస్.



(క్రైం అండ్ క్రిమినల్ ట్రాకింగు నెట్వర్కు అండ్ సిస్టం)లో ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలన్నారు. అదేవిధంగా ...ఈ-సాక్ష్య పోర్టల్ లో కూడా క్రైం సీన్స్ కు సంబంధించిన చిత్రాలు నిక్షిప్తం చేయాలన్నారు. యు.ఐ (అండర్ ఇన్వెస్టిగేషన్ ) కేసులు తగ్గించాలి. ఓపెన్ డ్రింకింగ్ పై దృష్టి పెట్టాలి. డ్రోన్ కెమేరాలు విస్తృతంగా వాడాలి. జాతరలు, రథోత్సవాలు, ఆందోళనలు, భారీ బందోస్తులు, ఎన్ఫోర్స్మెంట్ వర్క్ లలో ఫ్లై చేయాలి. రోడ్డు ప్రమాదాలను తగ్గించాలి. ఇతర ప్రభుత్వ విభాగాలతో కలసి బ్లాక్ స్పాట్స్ సందర్శించి తగు చర్యలు

మిగతా 2లో

## పల్లెకు పోదాం కార్యక్రమం



నార్పల,మేజర్ న్యూస్ :భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు పల్లెకు పోదాం కార్యక్రమంలో భాగంగా నార్పల మండలంలోని బి.పప్పూరు, సోదనపల్లి, గుంజేపల్లిలో అంగన్వాడీ కేంద్రాలు, సచివాలయాలు, పాఠశాలలు, వెటర్నరీ హాస్పిటల్ ను సందర్శించినట్లు బీజేపీ మండల అధ్యక్షులు వడ్డి ప్రభాకర్ రెడ్డి తెలియజేశారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకి సమృద్ధిగా పోషకాలు అందిస్తున్నారా లేదా అని ఆరా తీశారు. సచివాలయంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా వివరాలు అడిగి తెలుసుకున్నారు.కేంద్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఇంటి వద్దకికి వెళ్లి పథకం గురించి తెలియచేయడం జరిగిందన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలను వసతి గృహాలలో నిర్వహించుకోవాలి

### – జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి శివరంగ ప్రసాద్



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: డాక్టర్. బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఈ నెల 14 వ తేదీన శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా షెడ్యూల్డ్ కులముల సంక్షేమం మరియు సాధికారత అధికారి శివరంగ ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ ఏప్రిల్ 14న నిర్వహించే అంబేద్కర్ జయంతి వేడుకలను మండల స్థాయిలో ఉన్న ప్రతి ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో నిర్వహించబడునని పేర్కొన్నారు. అదేవిధంగా జిల్లా స్థాయిలో పుట్టపర్తి పట్టణంలోని ఎనుములపల్లిలో ఉన్న సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం నందు ఉదయం 10 గంటలకు అంబేద్కర్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్, ప్రజా ప్రతినిధులు,తదితరులచే పూలమాలంకరణ కార్యక్రమం, తదుపరి సమావేశం ఉంటుందని తెలిపారు. కార్యక్రమాలను జయప్రదం చేయాలని శివరంగ ప్రసాద్ కోరారు.

## అధిక లోడుతో ప్రయాణిస్తే కఠిన చర్యలు : సిఐ



రాప్తాడు మేజర్ న్యూస్ : వాహన చోదకులు ప్రయాణికులతో అధికలోడుతో ప్రయాణిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వాహన చోదకులకు సిఐ శ్రీ హర్ష సూచించారు . గురువారం స్థానిక జాతీయ రహదారిపై వాహనాలను తనిఖీ చేసి అధిక లోడుతో ప్రయాణిస్తున్న వాహనాలకు జరిమానాల విధించి వాహన చోదకులు రహదారి నియమాలు పాటించాలని సూచించారు . ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

## శ్రీ సంగమేశ్వర స్వామి దేవాలయానికి నేమ్ బోర్డ్ బహుకరించిన జిఆర్‌టి జ్యువెలర్స్ అనంతపురం శాఖ



కూడేరు మేజర్ న్యూస్ : కూడేరు మండలంలోని దక్షిణ భారతదేశంలో పరిస్థితి గాంచిన జోడి లింగాల శ్రీ సంగమేశ్వర స్వామి దేవస్థానమునకు ఈనెల 12వ తారీకు శనివారం జరిగే రథోత్సవ సందర్భంగా జి ఆర్ టి జువెలర్స్ అనంతపురం శాఖ వారు శ్రీ సంగమేశ్వర స్వామి దేవాలయం కూడేరు పేరు గల నేమ్ బోర్డును దేవాములయ ముఖద్వారము గోపురం పైన ఏర్పాటు చేయడం జరిగింది అని గోవిందరాయ తంగ మలిగై. జి ఆర్ టి జ్యువెలర్స్ అనంతపురం శాఖ సంబంధించిన అధికారులు నాగ రాజేందర్ రెడ్డి , రామకృష్ణ, కన దాసన్, శరవనన్, తెలిపారు.

## ఏపీవోగా నాంచారమ్మ బాధ్యతల స్వీకరణ

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : మహాత్మగాంధీ ఉపాధి హామీ పథకం అనంతపురము రూరల్ మండల ఏపీవోగా నాంచారమ్మ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈమె గార్లదిన్నె మండలంలో ఏపీవోగా పనిచేస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ ఏపివోగా పనిచేస్తున్న చంద్రకళ బదిలీపై తాడిపత్రికి వెళ్లారు. ఈ సందర్భంగా నూతన ఏపీవో నాంచారమ్మ మాట్లాడుతూ మండలంలో ఉపాధి హామీ పథకం ద్వారా పని అడిగిన కూలీలందరికి పనులు కల్పించడానికి కృషి చేస్తానని తెలిపారు. కూలీలకు బిల్లులు సకాలంలో అందేలా చూస్తానని తెలిపారు.

## మంత్రి కొల్లు రవీంద్రని కలిసిన బిజెపి మండల అధ్యక్షుడు బొమ్మన ఓబిరెడ్డి



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ,గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్రను మర్యాద పూర్వకంగా కలిసినట్లు శింగనమల మండల అధ్యక్షుడు బొమ్మన ఓబిరెడ్డి తెలియజేశారు.ఫ్లవర్ బొకే అందించి పూలమాలతో సత్కరించినట్లు తెలియజేశారు. బిజెపి కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మద్యపానంలో వేలకోట్లు దోచుకున్నారు..

మొదటి పేజీ తరువాయి

ఉండేలా కూటమి చర్యలు తీసుకున్నదన్నారు. జగన్ పాలనలో 99 వేల కోట్ల క్యాష్ అండ్ క్యారీ విధానంలో అమ్మకాలు చేశారు. కూటమి పాలనలో అన్ని షాపుల్లో డిజిటల్ పేమెంట్ అందుబాటులో ఉంచామని, నవోదయం 2.0 ద్వారా నాటు సారా నిర్మూలనకు శ్రీకారం చుట్టామన్నారు. కియాతో అనంతపురం రూపురేఖల్ని నారా చంద్రబాబు మార్చారు. జగన్ అధికారంలోకి వచ్చాక ఇక్కడ ఏర్పాటు కావాల్సిన కియా అనుబంధ పరిశ్రమల్ని తెలంగాణకు తరిమేశారు. అనంతపురం హార్టికల్చర్ దేశంలో అగ్ర స్థానంలో నిలిపారు. బీసీలకు రక్షణ చట్టానికి శ్రీకారం చుట్టాం మని, విజన్ 2047 రూపొందించినా ఘనత మన ముఖ్యమంత్రి చంద్రబాబుకే చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డ్రోన్ కెమెరాలను నేరాల నియంత్రణలో విస్తృతంగా వినియోగించండి : ఎస్పీ

మొదటి పేజీ తరువాయి

తీసుకోవాలి. హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయండి. రోడ్డు భద్రతా నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. రాంగ్ రూట్ లో వెళ్లే వాహనాలపై, ఓవర్లోడ్, ట్రిపుల్ రైడ్, హెల్మెట్ లేకుండా మరియు రోడ్డు నిబంధనలు పాటించని వాహనదారులపై ఈ చలాన ద్వారా ఫైన్లు విధించాలని ఆదేశాలు జారీ... ఓపెన్ డ్రింకింగుపై దృష్టి పెట్టాలి. విజిబుల్ పోలీసింగ్ పెంచాలని...తద్వారా నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణలు సులువవుతాయని సూచనలు చేసారు. మట్కా, పేకాట, గంజాయి, ఇసుక అక్రమ రవాణా, తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేయాలని... ఫ్యాక్షన్ ప్రభావిత/సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎస్పీ స్పష్టం చేసారు. సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకోకుండా ప్రజల్లో అవగాహన తీసుకురావాలి. మహిళల భద్రతపై ప్రాధాన్యతగా దృష్టి సారించాలి. శక్తి మొబైల్ యాప్ పై విస్తృతంగా అవగాహన చేయాలి. ఫాస్ట్ ట్రాక్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి నిందితులకు శిక్ష పడేలా చూడాలని సూచనలు చేశారు. నేరాలపై ప్రజల్లో అవగాహన తెచ్చేందుకు జిల్లా వ్యాప్తంగా తిప్పుతున్న ఎల్ ఈ డి డిస్ప్లే మహీంద్రా బొలేరో వాహనం సేవలు విరివిగా వినియోగించాలి. సమాజంలో శాంతి భద్రతలను పరిరక్షించి, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నిరోధించి, ప్రజాజీవన విధానంలో ప్రశాంతమైన వాతావరణం నెలకొల్పడం మన భాద్యత అని తెలిపారు. ప్రజలతో మమేకమై వారితో స్నేహభావంతో సహయకారిగా మెలిగినప్పుడే పోలీసులు పట్ల సదాభిప్రాయం ఏర్పడి విశ్వాసం పెరుగుతుందన్నారు.

సి.ఐ యుగంధర్ కు డిజిపి డిస్క్ అవార్డును అందజేసిన జిల్లా ఎస్పీ ఇప్పటి పామిడి సి.ఐ యుగంధర్ 2022 సంవత్సరంలో రాయదుర్గం సి.ఐ గా పని చేశారు. ఆసందర్భంగా మధ్యప్రదేశ్, మహారాష్ట్ర గ్యాంగుల నుండీ 24 తుపాకులు సీజ్ చేశారు. అద్భుతమైన ఈ గుడ్ వర్క్ ను గుర్తించి సి.ఐ యుగంధర్ ను గౌరవ రాష్ట్ర డిజిపి డిస్క్ అవార్డుకు ఎంపిక చేశారు. సదరు అవార్డును జిల్లా ఎస్పీ ప్రదానం చేశారు. ఈ సమావేశంలో తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి , అడిషనల్ ఎస్పీ డి.వి.రమణమూర్తి, డీఎస్పీలు వెంకటేశులు, రవిబాబు, శ్రీనివాస్, మహబూబ్ బాషా, ట్రైనీ డీఎస్పీ అస్రాఫ్ అలీ, జిల్లాలోని సి.ఐ లు, ఎస్సైలు, తదితర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో స్వచ్ఛ ఆంధ్రకు తూట్లు.!

మొదటి పేజీ తరువాయి

స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ అంటూ ఒకరోజు కలరింగ్ ఇచ్చిన ఉన్నతాధికారులు ఆసుపత్రిలో జరుగుతున్న గలీజ్ పనులపై కనీసం అవగాహన లేకుండా కేవలం తమ కార్యాలయా లకే పరిమితం అవుతూ ఆసుపత్రిని భ్రష్టు పట్టించడంలో తమకంటూ ప్రత్యేక పాత్రను పోషిస్తున్నారు. తమ కార్యాల యాన్ని అత్యంత చాకచక్యంగా తీర్చిదిద్దుకుని పనిలో బిజీ బిజీగా గడుపుతున్న ఆ ఉన్నతాధికారులు తమ ఆసుపత్రి వ్యవహారంపై కనీస పర్యవేక్షణను మరిచిపోయారంటూ వారి దౌర్భాగ్యమైన వ్యవహారంతో ఆసుపత్రి అభాసుపాలు అవుతోందని బహిరంగంగానే వారి తోటి వైద్యులే వారిపై తీవ్రమైన విమర్శలు చేస్తున్నారు. కేవలం తమ స్వార్థ ప్రయోజనాలతో ఆసుపత్రి వ్యవహారాలలో ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ ఆసుపత్రి ఖ్యాతిని దౌర్భాగ్యంగా తయారు చేశారని బహిరంగంగా విమర్శిస్తున్నారు. కనీసం తమ ఆసుపత్రి పరిధిలో జరుగుతున్న చెత్త వ్యవహారంపై ఎలాంటి పర్యవేక్షణ చేయని ఆర్ ఎం ఓ లు కేవలం కార్యాలయానికే పరిమితమయ్యారని దుమ్మెత్తి పోస్తున్నారు.

### బాబోయ్ కుక్కలు..

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలోని ఐడి వార్డు సమీపంలో ఉన్న వైద్యుల ఉన్నత శ్రేణి పీజీ విద్యార్థుల హాస్టల్ సమీపంలో నిత్యం కుక్కల బెడద వేధిస్తోంది. గతంలో ఇక్కడ సెప్టిక్ ట్యాంక్ నిండి నీరు పారుతున్న పట్టించుకోని అధికార యంత్రాంగం అక్కడ పదుల సంఖ్యలో కుక్కలు సంచరిస్తున్న అవి ఎప్పుడు ఎలా తమపై దాడి చేస్తాయోనని బిక్కుబిక్కుమంటూ ప్రాణాలను అరచేతిల పెట్టుకుని వారు కాలాన్ని గడుపుతున్నారు. అధికారుల దృష్టికి అనేకసార్లు సమస్యను తీసుకువెళ్లిన వారు తమ స్వార్థం చూసుకుంటున్నారే తప్ప ఆసుపత్రిని గాలికి వదిలేసారం అంటూ తీవ్రమైన విమర్శలు వినిపిస్తున్నాయి. ఆసుపత్రిలో ఏసీలు పనిచేయవు కనీసం ఫ్యానులు కూడా తిరగకపోయినా తాము మాత్రం అద్దాల మేడలో ఉంటూ సీలింగ్ పై ప్రత్యేకమైన అందమైన డిజైన్ తో ప్రజల సొమ్మును ఖాళీ చేయడంలో వారు నిష్ణాతులుగా మారారని తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆసుపత్రి వ్యవహారంలో కనీసం వారి బాధ్యతను మరిచి ఇష్టాను సారంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు చేస్తున్నారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం తమ కార్యాలయాలలోని మొద్దు నిద్రను వీడి ఆసుపత్రిలో జరుగుతున్న దుర్భరమైన దౌర్భాగ్యమైన పరిస్థితిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ఊరూరా గొలుసు దుకాణాలు...

మొదటి పేజీ తరువాయి

లైసెన్సుదారులు బెల్టు దుకాణాలను ప్రోత్సహిస్తున్నారు. వాటిని నియంత్రించాల్సిన అబ్కారీ అధికారులు పట్టించుకోవడం వదిలేశారు. దీంతో నిర్వాహకులు తమకు అడ్డే లేదన్న ధోరణి ప్రదర్శించడంతో బెల్టు దుకాణాలు మూడు పువ్వులు, ఆరు కాయలుగా కొనసాగుతున్నాయి. గొలుసు దుకాణాలకు అడ్డుకట్ట వేయాల్సిన ఎక్సైజ్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంతో అవి ఊరూరా పుట్టగొడుగుల పుట్టుకొస్తున్నాయి. ఉరవకొండ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 7 మద్యం దుకాణాలు ఉన్నాయి. ఆమిద్యాల గ్రామంతో కలిపి పట్టణంలో 5 మద్యం దుకాణాలు, పాల్తూరు, విడపనకల్ మండల కేంద్రంలో ఒక్కొక్కటి చొప్పున రెండు దుకాణాల్లో మద్యం అమ్ముకునేందుకు లైసెన్స్ దారులు అనుమతులు కలిగి ఉన్నారు. ఈ నేపథ్యంలో మద్యం విక్రయాలు భారీగా పెంచుకొని సొమ్ము చేసుకునేందుకు దుకాణ దారులు అడ్డుదారుల్లో గొలుసు దుకాణాలకు తలుపులు తీశారు. ఈ క్రమంలో పుట్టగొడుగులను మించి గ్రామ గ్రామాన బెల్టు దుకాణాలు పుట్టుకొస్తున్నాయి. గ్రామాల్లో గొలుసు దుకాణాల నిర్వాహకుల నుంచి ముందస్తుగా నచ్చిన కాటికి రూ లక్షల్లో అడ్వాన్సులు తీసుకొని వారికి మద్యం సరఫరా చేస్తున్నారు. ఎక్సైజ్ పరిధిలో ఉరవకొండ మండలంలోని షేక్షాన్నిపల్లి, చిన్న ముష్టూర్, నేరమెట్ల, రాకెట్ల, నింబగల్, వెలిగొండ, విడపనకల్ మండలం పరిధిలో కొత్తకోట, గడేకల్, చీకులగురికి, హావలిగి, కరకముక్కల, కొట్టాలపల్లి, వేల్పుమడుగు తదితర గ్రామాల్లో గొలుసు దుకాణాలు యదేచ్ఛగా కొనసాగుతున్నా ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడం లేదు. గొలుసు నిర్వాహకులు ఒక్కో బాటిల్ నుంచి రూ.10ల నుంచి రూ.20ల వరకు అదనంగా దోచేస్తున్నారు. మామూళ్ల మత్తుకు అలవాటు పడ్డ అబ్కారీ అధికారులు కర్ణాటక మద్యం రవాణాపై అధికంగా దాడులు చేస్తూ వారిపై మాత్రమే తమ ప్రతాపాన్ని చూపుతున్నారు. గొలుసు దుకాణాలను కట్టడి చేసి అనధికార పర్మిట్ రూములు లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ అధికారులను ప్రజలు కోరుతున్నారు.

## అనాథ మృతదేహానికి అంతిమ సంస్కారం



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం ఉదయం అడ్మిట్ అయి గుర్తు తెలియని 60 సంవత్సరాల వృద్ధుడు మధ్యాహ్నం మరణించడం జరిగింది. హాస్పిటల్స్ సిబ్బంది రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించగా రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ వారు ఆ నలుగురు సేవా సమితి సభ్యులకి సమాచారం ఇవ్వగా గురువారం ఉదయం పాత గుంతకల్లులో ఉన్న హిందూ స్మశాన వాటికలో వారి అంతిమ సంస్కారాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆ నలుగురు సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మంజుల వెంకటేష్, ప్రదీప్ ఆచారి, భాగ్యరాజ్, వంశీ, స్నేహ, రవీంద్ర, వేణు, శ్రీనివాసులు, భాస్కర్, మరియు రెండవ పట్టణ కానిస్టేబుల్ దూద్ పీరా, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చిక్కనేశ్వర రథోత్సవానికి ఎమ్మెల్యేని ఆహ్వానించిన టిడిపి నాయకులు

**-అలక మానిన యువ నాయకుడు**



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కణేకల్ లో ఆదివారం జరిగే శ్రీ చిక్కణ్ణేశ్వర స్వామి రథోత్సవానికి విప్ రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులును ఆహ్వానించిన కణేకల్ టీడీపీ నాయకులు, ఆలయాధర్మకర్త, గత రెండు రోజుల క్రితం వైసీపీ నాయకులతో ఇద్దరు ఆలయ సభ్యులతో కలిసి ఆలయ ధర్మకర్త ముందుగా వైసిపి సమన్వయకర్త మెట్టు గోవింద్ రెడ్డిని ఆహ్వానించారు. ఫోటో కాల్ ప్రకారం ముందుగా స్థానిక ఎమ్మెల్యే ని ఆహ్వానించాలని, ఇప్పుడు కూడా వైసిపి ప్రభుత్వం అధికారంలోకి ఉందనుకుంటున్నారు ఏమో ధర్మకర్త అని కనేకల్ యువ నాయకుడు సోషల్ మీడియాలోను స్థానిక టిడిపి నాయకులతోను ఆవేదన పడ్డాడు. ఆలయ ధర్మకర్త ఆహ్వానాన్ని ఎండగట్టాడు. దీనితో ఆలయ ధర్మకర్త టిడిపి నాయకులు ఆలయ సభ్యులతో కలిసి గురువారం రాయదుర్గం శాసనసభ్యులు ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ కలేకుర్తి లాలెప్ప, క్లస్టర్ ఇన్చార్జ్ ఆనంద్ రాజులు, ధర్మకర్త ప్రసాద్ రెడ్డి, కళ్యాణ మండపం ధర్మకర్త వేలూరి మరియప్ప, బీటీ రమేష్, చంద్రశేఖర్ గుప్తా, అనిల్ చౌదరి, కురువ నాగరాజు, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## పోషణ ప్రాధాన్యంపై అవగాహన పెంచండి

**-ఆమిద్యాలలో పోషణ పక్వాడ కార్యక్రమం**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పోషణ ప్రాధాన్యంపై గర్భవతులు, బాలింతల్లో అవగాహన పెంచాలని ఉరవకొండ సిడిపిఓ డాక్టర్ బిఎన్ శ్రీదేవి తెలిపారు. గురువారం మండల పరిధిలోని ఆమిద్యాల పెన్నోబులేసుని దేవాలయంలో సిడిపిఓ డాక్టర్ బి.ఎన్ శ్రీదేవి ఆధ్వర్యంలో 7 వ పోషణ పక్షోత్సవ కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పోషణ పక్వాడ పథకం పట్ల గర్భవతులు, బాలింతలకు అవగాహన కల్పించారు. ఈ నెల 8 నుంచి 22 వ తేదీ వరకు ప్రతి అంగన్వాడి కేంద్రంలో ప్రత్యేక కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సహాయ సిడిపిఓ ఎల్లమ్మ, సూపర్వైజర్ రబియా, సచివాలయ గ్రామ మహిళ సంరక్షణ కార్యదర్శి పద్మావతి, అంగన్వాడి నిర్వాహకులు, ఝాన్సీ, జి. రంగమ్మ, నాగవేణి, రత్నమ్మ, పి. రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నేలకు ఒరిగిన మొక్కజొన్న పంట

**-పొలాలను పరిశీలించిన వ్యవసాయ అధికారి శ్రావణ్ కుమార్**



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్లు కనేకల్ క్రాస్ పుల్లంపల్లి కొత్తపల్లిలో బుధవారం వేసిన గాలివానకు దెబ్బతిన్న మొక్కజొన్న పంట పొలా లను వ్యవసాయ అధికారి శ్రావణ్ కుమార్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ నేలకు ఒరిగిన పంట పొలాలను సందర్శించి ప్రాథమిక నష్టం విలువలను అంచనా వేయడానికి వచ్చామన్నారు. మొక్కజొన్న పంట ప్రస్తుతం 65 నుండి 90 రోజుల వరకు ఉందన్నారు 60 రోజులు ఉండే పంట కంకి పోసుకునే దశ 90 రోజులు పంట గింజలు ఊరే దశలో ఉండడం గమనించామన్నారు. కంకి బరువు కు మొక్క పూర్తిగా నేలకు ఒరగడం గమనించామన్నారు. సుమారు 62 మంది రైతులకు గాను 48 హెక్టార్లలో పంట దెబ్బతినిందని సుమారు 6.67 లక్షలు నష్టపోవడం జరిగింది ఉంటుందన్నారు. రైతు వారి పొలాలను రైతు సేవా కేంద్రం సిబ్బంది సందర్శించి వారి వివరాలను సేకరిస్తారు అన్నారు. నష్టపోయిన రైతులు వారు భూమి పట్టా పాసుబుక్కు పుస్తకం ఆధార్ బ్యాంకు ఖాతా జిరాక్సు వారి యొక్క రైతు సేవా కేంద్రంలో సమర్పించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు సురక్షితం

**-రాకెట్ల పీహెచ్సీ లో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గర్భవతులు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు చేయించుకోవాలని, ఇంటి వద్ద కాన్పులు శ్రేయస్కరం కాదని వైద్యాధికారి డాక్టర్ పావని తెలిపారు. గురువారం మండలంలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ పావని ఆధ్వర్యంలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన గర్భిణీలకు అన్ని రకాల ఆరోగ్య పరీక్షలు చేశారు. వారికి ఆరోగ్య విషయాల పట్ల అవగాహన కల్పించారు. హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ ఎండి షఫీ, సిహెచ్ఓ నాగ రంగయ్య మాట్లాడుతూ రక్తహీనత నివారణకు సరైన పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఆకుకూరలు, కూరగాయలు, గుడ్లు, మాంసం, చేపలు విరివిగా తీసుకోవాలని గుర్తు చేశారు. వ్యక్తిగత పరిశుభ్రత అలవర్చుకోవాలని, ఇంటి వద్ద కాన్పులు సురక్షితం కాదని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు చేయించుకోవాలని అవగాహన కల్పించారు. అయోడిన్ కలిగిన ఉప్పు వాడాలని తెలిపారు. గర్భవతులు, వారి సహాయకులకు ఆరోగ్య సహాయకులు నిమ్మల వెంకటేష్, ముకుందర్, రాఘవేంద్ర స్వామి భోజన వసతి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు శేఖర్, స్వర్ణలత, స్టాప్ నర్సులు జినాతున్నిసా, సునీత, సి హెచ్ ఓ భవాని, హిమబిందు, నాగ సురేఖ, హెబ్సిబా, రూప తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వానికి మాలలు రుణపడి ఉంటాం

**ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌కు సత్కారం**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోనే కూటమి ప్రభుత్వానికి, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కు రుణపడి ఉంటామని జై భీమ్ యువజన సంఘం గౌరవాధ్యక్షులు, విశ్రాంత ఉపాధ్యాయులు తమన్న, అధ్యక్షులు లేపాక్షి అన్నారు. ఎస్సీ మాల సామాజిక భవన నిర్మాణానికి రూ. 25లక్షలు నిధులు మంజూరు చేయించినందుకు రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ను సంఘం ప్రతినిధులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతపురంలోని ఆయన క్యాంప్ కార్యాలయంలో కలిసిన జై భీమ్ యువజన సంఘం ప్రతినిధులు ఆర్థిక మంత్రి కేశవ్ ను శాలువాలతో పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయులు తమన్న మాట్లాడుతూ మాల సామాజిక కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 25లక్షల నిధులు మంజూరు చేయించినందుకు కేశవ్ కు ధన్యవాదములు తెలిపారు. ఇటీవల తమ సామాజిక వర్గానికి అవసరమైన కమ్యూనిటీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం అందించినట్లు గుర్తు చేశారు. మాలల విజ్ఞప్తిని గుర్తుంచుకొని అనతి కాలంలోనే రూ. 25లక్షల నిధులు మంజూరు చేసినందుకు తమకు రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ యువజన సంఘం కార్యదర్శి ఎం రాజేష్, ఉపాధ్యక్షులు సోమశేఖర్, జాయింట్ సెక్రెటరీ తేజ, కోశాధికారి గంగోల రాజు, సభ్యులు సూర్యనారాయణ, మోహన్, సునీల్, బాలు, అజిత్, ప్రేమ్ కుమార్, దిలీప్, ఓబులేసు, సుధాకర్, సురేష్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## రోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం

**- డిసిహెచ్ఓ పాల్ రవికుమార్**



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు తరచూ విధులకు డుమ్మా కొడుతుండడంతో జిల్లా అధికారి డిసిహెచ్ఓ పాల్ రవికుమార్ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వాళ్ళు రికార్డులను రిజిస్టర్లు పరిశీలించారు. డిసిహెచ్ఓ పాల్ రవికుమార్ మాట్లాడుతూ డాక్టర్లు గాని సిబ్బంది గానీ విధులకు డుమ్మా కొట్టిన యెడల చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ ఆసుపత్రి నందు వైద్యులు సిబ్బంది పై వచ్చిన సమాచారం మేరకు అధ్యాయం చేసేకి వచ్చానన్నారు ఎవరైతే డ్యూటీలో అలసత్వం ఊహించిన డాక్టర్లకు మెమో అందించామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి ప్రజల కోసమే నిరంతరము వైద్య సేవలు అందుబాటులో ఉండాలన్నారు. పనివేళలో తప్పనిసరిగా పనిచేయాలి రిజిస్టర్ లో సంతకం మాత్రమే కాదు ఎఫ్ ఆర్ ఎస్ ఆస్పత్రిలోనే చేయాలి బయట లొకేషన్ గుర్తించాలి బయట చేసిన యెడల వారిపై కూడా చర్యలు చేపడతామన్నారు. ఈ ఎఫ్ ఆర్ ఎస్ ని విజయవాడ తాడేపల్లి సెక్రటేరియట్ కి పంపడం జరుగుతుందన్నారు. రోగుల విషయంలో డాక్టర్లు గానీ సిబ్బంది గాని కసురు కోకుండా స్నేహభావంతో వైద్య సేవలు అందించాలన్నారు. ఎన్టీఆర్ చికిత్సలను పేద ప్రజలకు ఆసుపత్రిలోనే చేయాల్సి ఉంటున్నారు. రక్త పరీక్షలు, లేబరేటరీ స్కానింగ్ అన్ని ఇక్కడే ఉచితంగా అందిస్తామన్నారు. ఎవరైనా ప్రభుత్వ ఆసుపత్రిలో డబ్బులు డిమాండ్ చేస్తే లిఖితపూర్వకంగా 8008553730 కి ఏ టైములోనైనా నా దృష్టికి తీసుకొస్తే వారిపైన విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని ప్రజలకు సూచించారు.

## సమస్యల పరిష్కారంపై

# అలసత్వం వీడాలి



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఉద్యోగుల న్యాయమైన సమస్యలు పరిష్కరించడంలో మేనేజింగ్ డైరెక్టర్ అలసత్వం విడాలని నేషనల్ మజ్దూర్ యూనియన్ అసోసియేషన్ డిపో ఉపాధ్యక్షులు సి. ఓబులేసు తెలిపారు. గురువారం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ స్థానిక ఆర్టీసీ డిపో గేటు ముందు యూనియన్ నాయకులు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ ప్రజా రోడ్డు రవాణా సంస్థ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని 2024 నవంబర్ 5వ తేదీ వినతి పత్రాన్ని మేనేజింగ్ డైరెక్టర్ కు ఇచ్చినట్లు గుర్తు చేశారు. అదేవిధంగా 2025 మార్చి 25వ తేదీ మరోసారి సమస్యలను పరిష్కరించాలని మేనేజింగ్ డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన ఆయన నిర్లక్ష్యం ప్రదర్శించడం తగదని వాపోయారు. యాజమాన్యం నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మరోసారి ధర్నా కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. తక్షణమే సమస్యల పరిష్కారం పై చొరవ చూపాలని ఈ సందర్భంగా ఉద్యోగులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ డి సి సాంబశివరావు, డిసి తిరుపాలమ్మ, ఆయిల్ డిసి రామచంద్రుడు, యూనియన్ సీనియర్ నాయకులు రామకృష్ణ, గ్యారేజీ కార్యదర్శి సురేష్, కోశాధికారి గోవిందప్ప, ఉరవకొండ డిపో కమిటీ సభ్యులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికే జనవాణి

## మంగళగిరిలో నిర్వహించిన జనవాణిలో అర్జీలు స్వీకరించిన అహుడ చైర్మన్, జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : ప్రజా సమస్యల పరిష్కార వేదికే జనవాణి అని అహుడ చైర్మన్, జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ అన్నారు. గురువారం మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన జనవాణి కార్యక్రమంలో అహుడ చైర్మన్, జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్, జనసేన నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, అనంతపురం లీగల్ సెల్ జి. మురళీకృష్ణ, వీర మహిళ ప్రాంతీయ కోఆర్డినేటర్ కసిరెడ్డి మధులత తదితరులు అర్జీలను స్వీకరించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చినవారు తమ సమస్యలను తెలియజేశారు. ఈ సందర్భంగా టిసి వరుణ్ మాట్లాడుతూ.. జనవాణి దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను ప్రాధాన్యత పరంగా పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ కర్తవ్యం అని వరుణ్ పునరుద్ఘాటించారు.

# శింగనమల ఎమ్మెల్యేకు వినతిపత్రం



పుట్లూరు,మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ శింగనమల అసెంబ్లీ కో కన్వీనర్ కుందూ శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కి వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ పుట్లూరు మండలంలోని సుబ్బరాయుడు సాగర్ నుండి రామలింగయపల్లి, చెర్లోపల్లి మీదుగా పుట్లూరు కి కాలువ నిర్మాణం చేపట్టాలని కోరారు. కాలువ నిర్మాణం వలన 20 కిలో మీటర్లు తిరిగి రావలసిన నీరు 5 కిలో మీటర్లు దూరంలోనే పుట్లూరు, కోమటికుంట్ల,గరుగుచింతలపల్లి చెరువులకు వెంటనే చేరుతుందని తెలియజేశారు. వెంటనే ఈ కాలువ నిర్మాణం చేపట్టడానికి తగిన నిధులు,అనుమతులు తీసుకురావాలని కోరారు. గండి కోట నుంచి ఎత్తి పోతల పథకం ద్వారా పుట్లూరు మండలానికి తాగు,సాగు నీరు తీసుకురావాలని తెలిపారు. పుట్లూరు మండలాన్ని కరువు మండల జాబితాలోకి చేర్చాలని కోరారు. గూగూడులో సౌకర్యాలు కల్పించండి...నార్పల మండలంలోని గూగూడు గ్రామంలో ఉత్సవాలు దగ్గరలో ఉన్నాయని తెలిపారు. గూగూడులో సిమెంట్ రోడ్ల నిర్మాణం,భక్తులకు రెడీ మెంట్ టాయిలెట్స్,తాగునీరు లాంటి సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఇతర రాష్ట్రాలనుండి వచ్చిన వారికి తగిన సౌకర్యాలు కల్పించాలని ఎమ్మెల్యే శ్రావణికి భారతీయ జనతా పార్టీ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమములో పుట్లూరు మండల అధ్యక్షుడు గుర్జరి సుబ్బరాయుడు,నాయకులు మానవతి వెంకటయ్య,రామిరెడ్డి,నరసింహారెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా తొలి విద్యా దశ స్నాతకోత్సవం




కదిరి, మేజర్ న్యూస్ :మున్సిపల్ పరిధిలోని బేరిపల్లిలోనీ జైన్ పాఠశాల నందు తొలి విద్యా దశ (ప్రీ ప్రైమరీ) స్నాతకోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. యూకేజీ విద్యార్థుల కు జరిగిన గ్రాడ్యుయేషన్ డే వేడుకలు లో విద్యార్థుల తల్లిదండ్రులను ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమా మహేశ్వర్ మాట్లాడుతూ పిల్లలకు మంచి, చెడులను తెలియజేసే సరైన సమయమని, ఈ వయసు నుండే చిన్నారులకు నైతిక విలువలు బోధిస్తూ ఉండాలని,బంగారు భవిష్యత్ కు బాటలు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం చిన్నారుల చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

# మంత్రి కొల్లు రవీంద్ర దృష్టికి గిరిజన తండాల సమస్యలు



ముదిగుబ్బ, మేజర్ న్యూస్: మండల పరిధిలోని గిరిజనులు, గిరిజన తండాలలో నెలకొన్న సమస్య లను, డీలర్లు ఎదుర్కొంటున్న బఫర్ సమస్యలు పరిష్కరించాలంటూ గురువారం జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రకు వినతి పత్రం అందజేసినట్లు హిందూపురం పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ హేమలత తెలిపారు. గురువారం అనంతపురం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ లో మంత్రి దృష్టికి తమ సమస్యలు తెచ్చినట్లు ఆమె తెలిపారు.

# అట్టహాసంగా డాక్టర్ హనెమాన్ జయంతి వేడుకలు...

## - నమ్మకమైన హోమియో వైద్యంపై విస్తృత అవగాహన కల్పించాలి...
## - డాక్టర్ పోగుల కుమారయ్య, డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు పిలుపు

**అనంతపురం మేజర్ న్యూస్ :** ప్రపంచ మానవాళికి దుష్ప్రభావం లేని నమ్మకమైన వైద్యం అందించిన డాక్టర్ హనెమాన్ 270 వ జయంతి వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. గురువారం స్థానిక సప్తగిరి సర్కిల్ లోని బల్ల కాన్ఫరెన్స్ హాల్లో రాష్ట్రీయ మెడికల్ ఆయుష్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి డాక్టర్ పోగుల కుమారయ్య అధ్యక్షత వహించారు. రామ సదరన్ స్టేట్స్ కోఆర్డినేటర్ డాక్టర్ వీరబోయిన నాగేశ్వరరావు విశిష్ట అతిథిగా హాజరయ్యారు. డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు సమన్వయం చేశారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. డాక్టర్ నాని నవోమి ఆలపించిన పాట ఎంతగానో ఆకట్టుకుంది. చిన్నారి శ్రీనిధి చేసిన యోగాసనాలు అబ్బురపరిచాయి. శ్రీనివాస డయాగ్నస్టిక్ సెంటర్ వారు ఉచిత రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. మానవసేవే మాధవ సేవగా భావించి ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేని హోమియోపతి వైద్య విధానాన్ని కనుగొన్న మహోన్నత వ్యక్తి డాక్టర్ హనెమాన్ అని కొనియాడారు. హోమియోపతి నమ్మకమైన వైద్యమని.. వైద్యం పట్ల ప్రజల్లో మరింత చైతన్యాన్ని పెంపొందించేందుకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని డాక్టర్ పోగుల కుమారయ్య, తిరుపతి నాయుడు లు పిలుపునిచ్చారు. అనంతరం విశిష్ట అతిథి డాక్టర్ వీరబోయిన నాగేశ్వరరావు, రామ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పోగుల కుమారయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఆయుష్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్



తిరుపతి నాయుడు, డాక్టర్ శాంతిప్రియలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డాక్టర్ శాంతి ప్రియ రాష్ట్ర మహిళా విభాగం కోఆర్డినేటర్, డాక్టర్ ఎన్. ఏ ఎన్.మాలిక్, డాక్టర్ పోగుల నాగేంద్రబాబు, డాక్టర్ శ్రీనివాస నాయక్ జిల్లా అధ్యక్షులు, డాక్టర్ చంద్రమౌళి జిల్లా ఉపాధ్యక్షులు, డాక్టర్ మురళీకృష్ణ జిల్లా ట్రెజరర్, డాక్టర్ షేక్షావలి, డాక్టర్ నరసింగరావు, డాక్టర్ వీక్షిత. జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్స్, జిల్లా నాయకులు డాక్టర్ వేణుగోపాల్, డాక్టర్ నజీమ్, డాక్టర్ వనిత. డాక్టర్ ఆనంద్. డాక్టర్ మమత. డాక్టర్ హర్ష ప్రసాద్. డాక్టర్ నాగరాజు. డాక్టర్ అమృత తదితరులు ప్రసంగించారు. సీనియర్ సిటిజన్ ఫోరం జిల్లా అధ్యక్షులు, రమణ, శ్రీ ప్రణవ లీల రాజ్య లక్ష్మమ్మ ఆశ్రమము అధ్యక్షులు, పరుచూరి సూర్యప్రకాశరావు, పీజీ నాగభూషణం, సూర్యనారాయణ, మారుతి, రామ సుబ్బన్న, కోటిరెడ్డి, అల్లా బకాస్, సద్గురు పీఠం సేవా కేంద్రం సభ్యులు నరసింహులు పాల్గొన్నారు.

# దందా నాయక్!!
# అక్రమ వసూళ్లకు ఆ డ్రైవర్, 'కీ" లేడీనే 'కీ'

మొదటి పేజీ తరువాయి

తెలుస్తోంది. అందువల్లేనట కళ్ళముందే తప్పుడు పనులు చేస్తున్న ఆ శాఖ, జిల్లా ఉన్నతాధికారులు సైతం మాకు వచ్చేటివి వస్తే చాలు అన్నట్లుగా జనం ఏమనుకుంటే ఏమి, పత్రికలు ఏం రాస్తే ఏమవుతుంది అన్నట్లుగా అక్కడి వ్యవహారం తయారైందని తెలిసింది.

**ఆ కార్యాలయంలోని మొత్తం.. అవినీతికి అక్రమ వసూళ్లకు ఆ డ్రైవర్ " కీ" లేడినే "కీ"?**








ఆ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అక్కడి అధికారి విధులు నామ మాత్రమే. పనులు చేసేది మాత్రం మొత్తం డ్రైవర్ సునీలే, కార్యాలయం లోపల మరో ఒక అధికారిణి ఫలానా తప్పుడు పనికి ఇంత మొత్తం అంటూ ముందే రేట్ ఫిక్స్ చేస్తారు. ఆ తప్పుడు పనులకు వీరికి కలిసివచ్చిన పదమే ఎనీ వేర్. ఇక అసలు వసూళ్ల కథ ఇక్కడే ప్రారంభమవుతుంది. రైటర్ డాక్యుమెంట్లు తేవడమే ఆలస్యం అది కూడా సుమీ మధ్యాహ్నం మూడు గంటల వరకే స్థానికంగా ఉన్నవి, ఆ సమయం దాటిందా స్థానిక రిజిస్ట్రేషన్లకు అనుమతి లేదట. ఎనీ వేర్ పద్ధతిలో ఇతర ప్రాంతాలకు చెందిన అనంతపురం, ధర్మవరం, పెనుకొండ తదితర డాక్యుమెంట్ రైటర్లే నేరుగా రంగంలోకి దిగుతారట. కార్యాలయం వద్దకు రైటర్ డబ్బు తీసుకొని రావడం మొదలు కార్యాలయంలో జూనియ ర్ అసిస్టెంట్ ( కీ' లేడీ ) డాక్యు మెంట్ రైటర్ ను బయటకు వెళ్ళమని చెబుతూనే మొత్తం బయటే వసూళ్ల పర్వం ప్రారంభమవుతుంది. ఈ దందాలో ఆ.. నాయక్ కు సంబంధించిన పాస్వర్డ్ తో సైతం ఆ ఇద్దరే మొత్తం పని కానిచ్చేస్తారని తెలిసింది. ఏమి చేసినా ఎంతటి తప్పులు చేసినా ఉన్నతంగా ఉన్నత అధికారులు చర్యలు లేకపోవడంతో అవినీతిలో తగ్గేదేలే అన్నట్లుగా అక్కడ వీరి వ్యవహారం తయారైందని తెలిసింది. ఈ అనతి కాలంలోనే వీరు సంపాదించిన ఆస్తులు ఎంత? వీరికి మద్దతుగా ఉన్న ఆ ఉన్నతాధికారులు ఎవరు?ఆ అవినీతిపరులు చెబుతున్నట్లుగా దర్యాప్తు,నిఘా సంస్థలకు సైతం నెలవారి మాముళ్లు అందుతున్నాయా అందువల్లే వారు సైతం అని తెలిసిన మౌనంగా ఉన్నారా అన్న ఎన్నో అనుమానాలకు "మేజర్ న్యూస్" నెట్వర్క్ బృందం మరిన్ని పక్కా ఆధారాలతో మరో కథనంలో వివరించే ప్రయత్నం చేస్తుంది.




# తాడిపత్రి నల్ల బండలు గ్రానైట్ పరిశ్రమల సమస్యలు పరిష్కరించండి..

## - ఫోన్ ద్వారా మంత్రి కొల్లు రవీంద్రనాథ్‌ను కోరిన తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి..
## - అనంతపురం ఆర్ అండ్ బి అతిథి గృహంలో మంత్రిని కలిసిన పరిశ్రమల యజమానులు

అనంతపురం, మేజర్ న్యూస్ : అనంతపురం బివిఎల్ గోడౌన్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎక్సైజ్, మైనింగ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర కు ఫోన్ ద్వారా తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి తాడిపత్రి ప్రాంతంలోని నల్లబండలు గ్రనైట్ పరిశ్రమల సమస్యలు పరిష్కరించాలని కోరారు. అనంతపురం ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఆయా పరిశ్రమల యజమానులు మిమ్మల్ని వచ్చి కలుస్తారని చెప్పడంతో వారికి మంత్రి



అపాయింట్మెంట్ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు ఎదుర్కొంటున్న సమస్యలను క్షుణ్ణంగా వివరిం చారు. త్వరలో తానే స్వయంగా తాడిపత్రికి వచ్చి ప్రత్యక్షంగా పరిశీలిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నల్లబండలు గ్రానైట్ పరిశ్రమల యజమానులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతతో అందరికీ ఆరోగ్యం

**- తడి పొడి చెత్తను వేరు చేసి అందించండి - జిల్లా పంచాయతీ అధికారిణి సమత**



నల్లచెరువు, మేజర్ న్యూస్ : పరిసరాలు పరి శుభ్రంగా ఉంచుకుంటే అందరూ ఆరోగ్యంగా ఉండవచ్చని శ్రీ సత్య సాయి జిల్లా పంచాయతీ అధికారిణి సమత అన్నారు. మండలంలో విస్తృత పర్యటన చేశారు. మొదటగా అల్లు గుండు గ్రామ పంచాయతీ యందు చెత్త సంపద తయారీ కేంద్రం ను పరిశీలించారు. ఈఓఆర్డి శకుంతల, కార్యదర్శి విజయ్ తో కలిసి చెత్త సంపద కేంద్రం తో పాటు పరిసరాలను పరిశీలించారు. చెత్త సంపద కేంద్రం లో వర్మీ కంపోస్టు తయారీ, విడివిడిగా సమ కూర్చిన ఇరు రకాల చెత్తలను పరిశీలించి పారిశు ధ్య కార్మికులతో చెత్త సేకరణ, అధికారులు వాటి పనితీరుపై సమగ్రంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల కేంద్రంలోని చెత్తతో సంపద తయారీ కేంద్రం ను తనిఖీ చేశారు. సర్పంచ్ పంచ రత్నమ్మ ఆధ్వర్యంలో జిల్లా అధికారిణి కి మర్యాద పూర్వకంగా శాలువ కప్పి, పుష్పగుచ్చం అందించారు. వర్మి కంపోస్టు తయారీ, పలు రకాల ఎరువులు, తడి,పొడి చెత్త నిల్వలను స్వయంగా పరిశీలించారు. పరిసరాల పరిశుభ్రతపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో తనకల్లు, నల్లచెరువు పంచాయతీ కార్య దర్శులకు పరిశుభ్రత- పారిశుధ్యం పై సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రతి గ్రామంలో పారిశుధ్య కార్మికులు ఇంటింటికి వెళ్లి తడి పొడి చెత్త లను వేరువేరుగా సేకరించి కేంద్రాలలో వేరు చేసి నిలువ చేయడం జరుగుతుందని. రోడ్డుకు ఇరువైపులా ఉన్న కుండీలను తొలగించి తొందరలోనే ప్రతి ఇంటికి గోనెసంచి అందించి దానిద్వారా చెత్తను సేకరించడం జరుగుతుం దన్నారు. డి ఎల్ డి వో అంజనప్ప, ఈఆర్డి శకుంతల, కార్యదర్శులు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# 23న జరిగే అవిశ్వాస తీర్మానంలో చైర్‌పర్సన్‌ను పదవి నుంచి దింపేస్తాం

**- నాలుగేళ్లుగా మా వార్డుల అభివృద్ధి శూన్యం**

**- 23 తేదీలోపే మున్సిపల్ చైర్‌పర్సన్ రాజీనామా చేస్తే గౌరవిస్తాం - వైసీపీ కౌన్సిలర్లు**



కదిరి, మేజర్‌న్యూస్ : ఈ నెల 23వ తేదీన జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహించనున్నఅవిశ్వాస తీర్మాన సమావేశంలో తెదేపా, వైసీపీ కౌన్సిలర్లు పాల్గొని, ప్రస్తుత చైర్‌పర్సన్ నజీమున్నీసా ను అవిశ్వాసానికి మద్దతు పలికి చైర్‌పర్సన్ ను పదవి నుండి తొలగిస్తామని, లేనిపక్షంలో 23వ తేదీలోగానే చైర్‌పర్సన్ రాజీనామా చేస్తే గౌరవిస్తామని వైసీపీ కౌన్సిలర్లు తెలిపారు. గురువారం పట్టణంలోని ఆర్‌అండ్‌బీ బంగ్లా నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైసీపీ కౌన్సిలర్లు, నాయకులు కొలిమి జిలాన్, కిన్నెర కళ్యాణ్‌కుమార్‌లు మాట్లాడారు. చైర్‌పర్సన్‌కు దాదాపుగా నాలుగు సంవత్సరాలుగా చెబుతున్నామని, ప్రజా సమస్యలు పరిష్కరించాలని, వార్డులఅభివృద్ధికి కృషి చేయాలని, అన్ని వార్డులలో పర్యటించాలని చెప్పామన్నారు. కానీ కౌన్సిలర్లు ను పట్టించుకోలేదని, చైర్‌పర్సన్ భర్త, వారి బంధువులు అధికారం చెలాయిస్తున్నారన్నారు. రెండు సంవత్సరాలు నుంచి చైర్‌పర్సన్‌పై అవిశ్వాసం పెడుతామని, ఇతరులకు అవకాశం ఇవ్వాలని సైతం చెప్పినట్లు పేర్కొన్నామన్నారు. ఈ నెల 23న జరిగే అవిశ్వాస తీర్మానం ద్వారా చైర్‌పర్సన్‌ను పదవి నుంచి దింపేస్తామన్నారు. నాటి కదిరి రాజకీయ పరిస్థితులు కారణంగా అప్పటి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో తమను ప్రజలు గెలిపించారని, అనంతరం పార్టీతో సంబంధం లేని వ్యక్తిని తీసుకొచ్చి మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఎంపిక చేశామని పేర్కొన్నా..అప్పటి ఎమ్మెల్యేకు విలువ ఇచ్చి చైర్‌పర్సన్‌గా ఎంపికకు కృషి చేశామన్నారు. రెండున్నర సంవత్సరాలు ఒకరికి, మరో రెండున్నరేళ్లు అవకాశం ఇవ్వాలనే ఉద్దేశ్యంతోనే గతంలో మా పార్టీ కౌన్సిలర్లు టూర్ సైతం వెళ్లడం జరిగిందన్నారు. మారిన పరిస్థితుల కారణంగా వారు మమ్మల్ని సొంత పార్టీ కౌన్సిలర్లుగా సైతం పరిగణించలేదని, గత ఎన్నికలలో ఎన్నడూ లేనంతగా ఖర్చు చేసి కౌన్సిలర్లుగా గెలుపొం దామని, నాటి ఎమ్మెల్యే ఆదేశాలతో వారికి మద్దతు ఇచ్చామని, మా పరిస్థితి పక్కన పెట్టినా కూడా వార్డుల అభివృద్ధికి మేము ఏమీ చేయలేకపోయామన్నారు. ఇంత జరుగుతున్నా కూడా పార్టీ అధిష్టానం, జిల్లా అధిష్టానం, నియోజకవర్గ నాయకులు కానీ ఎవరూ పట్టించుకోలేదని, ఇది వారి కుటుంబ వ్యవహారంలా మారిందని విమర్శించారు. గత ఎన్నికల కంటే ముందు 6 మంది కౌన్సిలర్లు పార్టీ మారినా కూడా వారు పట్టించుకోలేదన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాకు గౌరవం ఇవ్వడంతో జరిగిందని, తాము సంతకాలు సేకరణ చేస్తున్న సమయంలో తమను వారించారని, మున్సిపాల్టీ అభివృద్ధి కోసం తాముంతా నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. 23న జరిగే అవిశ్వాస తీర్మానంలో కౌన్సిలర్లు అంతా పాల్గొని చైర్‌పర్సన్ పదవి నుండి తొలగించి, అనంతరం తమలో ఒకరిని చైర్మన్‌గా ఎన్నుకొంటామన్నారు. ఈ సమావేశంలో నాయకులు, కౌన్సిలర్లు వెంకటరంగారెడ్డి, సీపీ ఇస్మాయిల్, ఖాసీం, షానవాజ్, పిచ్చిలి శంకర, నౌషద్, దాదాపీర్, మురళి తదితరులు పాల్గొన్నారు.

# భూసార పరీక్షా ఫలితాలపై అవగాహన..



గార్లదిన్నె మేజర్ న్యూస్ మండల కేంద్రంలోని మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో గురువారం రోజున రైతులకు భూసార పరీక్ష కేంద్రం వ్యవసాయ అధికారిశ్రీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో మట్టి పరీక్షలు ఆధారంగా ఏ విధంగా ఎరువుల యాజమాన్య పద్ధతులు పాటించాలి అను అంశం మీద శిక్షణా కార్యక్రమం జరిగింది. వ్యవసాయ అధికారి సోమశేఖర్ వివరణ ఇస్తూ ఈ శిక్షణా కార్యక్రమాలు కేంద్రం మరియు రాష్ట్ర వ్యవసాయ శాఖలు అమలవుతున్న భూ సార పరిరక్షణ పథకం లో భాగంగా జరుగుతున్నాయని రైతులు తమ వ్యవసాయ భూముల్లో ఆరుతడి పంటలకు 3 సంవత్సరములకు ఒకసారి, నీటి వసతితో పండే పంట భూములకు ప్రతి 3 పంటలకు ఒకసారి ఖచ్చితంగా మట్టి పరీక్షలు చేయించాలని తెలిపారు. అలాగే ఈ మట్టి పరీక్షల కోసం మట్టి నమూనాలను ఏ విధంగా సేకరించాలి, ఎక్కడ సేకరించ చకూడదు, మట్టి నమూనాలు సేకరించడం లో ఏ జాగ్రత్తలు పాటించాలి మొదలగు విషయాలను తెలియజేశారు. రైతులు యూరియా ను కావలసిన మోతాదు కన్నా అధికంగా వాడటం వల్ల అలాగే కాంప్లెక్స్ ఎరువులు వాడవలసిన మోతాదు మించి వాడటం వల్ల చీడ పీడలు సమస్యలు, భూములు నిసారం కావడమే కాక దిగుబడులు గణనీయంగా తగ్గి రైతులు నష్టపోవడమే కాక తీవ్ర వాతావరణ మార్పులకు కూడా దారితీసి వ్యవసాయ రంగం దెబ్బ తింటుందని , కాబట్టి రైతులు శాస్త్రీయంగా ఆలోచించి మట్టి పరీక్షల ఆధారంగానే ఎరువుల యాజమాన్య విధానాలు అవలంబించి తద్వారా సుస్థిర దిగుబడులు సాధించాలని తెలియజేశారు.భూసార పరీక్షా ఫలితాల ఆధారంగా ఎరువుల వినియోగం అవగాహన కార్యక్రమంలో రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, ఏవో సోమశేఖర్ , ఏఈ వో వి.ప్రవంతి, విహెచ్‌ఏ గుల్బరేష ఎంపీఈ ఓ లలిత రైతులు పాల్గొన్నారు.

# ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగాలి



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : ప్రతి మహిళ కొంత సొమ్మును పొదుపు చేసి ఆర్థికంగా ఎదగాలని అప్పుడే మహిళా పురోభివృద్ధి సాధించగలరని ఎల్డీఎం ఏవి రమణ కుమార్ తెలిపారు పుట్టపర్తి వెలుగు కార్యాలయంలో ఆదర్శ రూరల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎల్డీఎం ఏవి రమణ కుమార్ పుట్టపర్తి ఎం ఈ ఓ బొల్లె ప్రసాద్ సంస్థ అధ్యక్షురాలు లక్ష్మీదేవి , కార్యదర్శి శివానంద , వెలుగు ఆంజనేయులు ,రిసోర్స్ పర్సన్ లు గంగరాజు ,శంకర్, రాజప్ప పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త పార్వతమ్మ వెలుగు మండల సమాఖ్య అధ్యక్షురాలు వెలుగు సీసీలు, మహిళా సంఘాల నాయకులు, వందలాది మంది ఖాతాదారులు పాల్గొన్నారు .

# పంతుల చెరువు తూమురాళ్లు తొలగించిన దుండగులు

**- సకాలంలో స్పందించిన ఇరిగేషన్ ఎఈ ఆదెమ్మ**



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పంతులచెరువు మొదటి తూము రాళ్ల ను గుర్తు తెలియని వ్యక్తులు తొలగించగా, చెరువు నీరు వృధాగా వెళ్లడం గమనించిన గ్రామస్తులు ఇరిగేషన్ అధికారిని ఆదెమ్మకు సమాచారం అందించారు. ఆమె వెంటనే స్పందిస్తూ తమ సిబ్బందితో కలిసి పంతుల చెరువు తూము వద్దకు చేరుకున్నారు. సాగునీటి అధ్యక్షుడు, రైతులు, గ్రామస్తుల సహకారంతో చెరువు నీటి వృథాను తాత్కాలికంగా అడ్డుకున్నారు. ఆమె మాట్లాడుతూ చెరువుల తూములు ఆస్తులు ధ్వంసం, చెరువు ల యందు అక్రమ మట్టి తవ్వకాలు చేసిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని, చెరువులు కాపాడుకోవడం మనందరి బాధ్యత అని తెలిపారు.

# అంబేద్కర్ గురుకులాల్లో ప్రవేశాలకు 13న పరీక్ష

**- ఆన్‌లైన్‌లో అందుబాటులో ఐదవ తరగతి, ఇంటర్ విద్యార్థుల హాల్‌టికెట్లు**

**- పరీక్ష కేంద్రాలకు అర్ధగంట ముందే విద్యార్థులు చేరుకోవాలి**

**- ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ కె.జయలక్ష్మి**

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఉమ్మడి అనంతపురము జిల్లా అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో 2025-26 విద్యా సంవత్సరానికి ఐదవ తరగతి, ఇంటర్మీడియెట్ ప్రవేశానికి కోసం ధరఖాస్తు విద్యార్థులకు ఈనెల 13న పరీక్ష నిర్వహిస్తున్నట్లు జిల్లా కో ఆర్డినేటర్ కె.జయలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఐదవ తరగతి విద్యార్థులకు ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు, ఇంటర్మీడియెట్ విద్యార్థులకు మధ్యాహ్నం 2 గంటల నుండి 4:30 గంటల వరకు జరుగుతాయన్నారు. ఇప్పటికే ప్రవేశ పరీక్షల హాల్‌టికెట్లు హెచ్‌టీటీపీఎస్://ఏపీబ్రాగ్‌సెట్.ఏపీసీఎఫ్ఎస్ఎస్.ఇన్‌లో అందుబాటు లో ఉన్నాయని, విద్యార్థులు హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకుని ప్రింట్ తీసుకుని పరీక్ష కేంద్రాలకు రావాలని తెలిపారు. హాల్ టికెట్‌లో కేటాయించిన పరీక్ష కేంద్రానికి విద్యార్థులు నిర్దిష్ట సమయము కన్నా 30 నిముషాలు ముందే చేరుకోవాలన్నారు. హాల్ టికెట్ విద్యా ర్థుల ఫోటో తప్పుగా ప్రింట్ కాబడిన విద్యార్థులు ఒరిజినల్ ఫోటో గుర్తింపు కార్డుతో పాటు పరీక్షకు హాజరుకావాలని సూచించారు. ఎవైనా సందేహాలుంటే జిల్లా కార్యాలయంలో పనివేళల్లో సెల్ నెం. 9949354106కు సంప్రదించాలని ఆమె తెలిపారు.

# "ఈ-శ్రమ్ పోర్టల్‌లో" సభ్యత్వ నమోదు చేసుకోండి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురము జిల్లాలో జూమాటో, ఆమేజన్, ఫ్లిప్‌కార్ట్, బ్లుడాట్, ఈకార్ట్ మొదలైన సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులు తమ సభ్యత్వాన్ని "ఈ-శ్రమ్ పోర్టల్లో"నమోదు చేసుకోవాలని జిల్లా కార్మిక సహాయ కమీషనర్ ఎస్.ఎన్ లావణ్య గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పోర్టల్లో సభ్యత్వము నమోదుపై ఈనెల 7వ తేది నుండి 17 వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని కార్మిక శాఖ కార్యాలయాల్లో అవగాహన కల్పిస్తామని, ఏవైనా సందేహాలుంటే సెల్ నెం. 9492555188కు సంప్రదించాలని ఆమె తెలిపారు.

# బిజెపి బలోపేతంపై దిశా నిర్దేశం



కదిరి రూరల్, మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ బలోపేతంపై గురువారం కదిరి పట్టణంలో బిజెపి క్రియాశీల కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షుడు జీవి శేఖర్ , మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథి, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు వంశీకృష్ణ తదితరులు హాజరయ్యారు. రానున్న రోజుల్లో పార్టీ సిద్ధాంతాలు విధి విధానాలు గురించి వివరిస్తూ.. పార్టీని జిల్లావ్యాప్తంగా బలోపేతం చేయడానికి చేపట్టాల్సిన చర్యలపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో ఓబీసీ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్, కార్యవర్గ సభ్యులు ఉత్తమ రెడ్డి తలుపుల గంగాధర్, పిటి ఆంజనేయులు, జిల్లా నాయకులు సుదర్శన్, కేశవరెడ్డి పీట్ల రామకృష్ణ, హసనాపురం చంటి, సమీవుల్లా తోపాటు మండలాల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నా వారిలో ఉన్నారు.

# నూతన బోరు బావిని ప్రారంభించిన మంత్రి సవితమ్మ

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** తీవ్ర త్రాగునీటి సమస్య పరిష్కరించడానికి నూతన బోరు బావిని రాష్ట్ర చేనేత జోళి శాఖ మంత్రి సవితమ్మ ప్రారంభించారు. గోరంట్ల పట్టణంలోని చౌడేశ్వరి కాలనీ నందు తాగు నీటి సమస్య ఉందని వార్డులోని ప్రజలు నాయకులు మంత్రి సవితమ్మ దృష్టి కు తీసుకురాగా వెంటనే బోర్ వేయాలని అధికారులను ఆదేశించడం జరిగింది. ఆమె ఆదేశాలు మేరకు అధికారులు నూతన బోరు బావి ఏర్పాటుకు మంత్రి సవితమ్మ చేత భూమి పూజ కార్యక్రమం చేపట్టి నూతన బోరు ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా మంత్రి సవితమ్మకు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమంలో తహసీల్దార్ మారుతీ, ఎంపిడిఓ నరేంద్రకుమార్, జిల్లా కార్యదర్శి నరసింహప్ప, కన్వినర్ సోముశేఖర్, కార్యదర్శి అశ్వా ర్థరెడ్డి, బాలకృష్ణ చౌదరి, పచ్చ అశోక్, అనుమోలు హరి, నరేష్, ఉత్తమరెడ్డి , నీడిమామిడి, రూషబాదేవుడు, బొబ్బిలి రాంమోహన్, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





**ఉమర్ ఇంట తేనిటీ విందుకు హాజరైనా మంత్రి సవితమ్మ**

రాష్ట్ర చేనేత బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ పట్టణ మైనార్టీ యువ నాయకుడు ఇంట తేనిరు విందుకు హాజరయ్యారు. పట్టణంలో ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమం ప్రారంభించడానికి విచ్చేయడం జరిగింది. కార్యక్రమం అనంతరం ఉమర్ ఆహ్వానం అయన ఇంటికి వెళ్లి తెనిరును స్వీకరించారు. అలాగే అయన కుటుంబ సభ్యులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దేవా నరసింహప్ప, కన్వినర్ సోముశేఖర్, కార్యదర్శి అశ్వార్థరెడ్డి, బాలకృష్ణ చౌదరి, పచ్చ అశోక్, నరేష్, ఉత్తమ్ రెడ్డి, నీడిమామిడి నిమ్మల శ్రీధర్, రూషభ దేవుడు, చంద్ బాషా, కన్నారెడ్డి, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి ప్రజలు సహకరించండి

**- మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం వారి ఉత్తర్వుల మేరకు 2025 -26 సంవత్సరమునకు సంబంధించిన ఇంటి పన్నులు ఈ నెల 30వ తేదీలోగా ఏక మొత్తంగా చెల్లించిన వారికి పన్ను మొత్తములో 5 శాతం రాయితీ ప్రకటించడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ పట్టణ ప్రజలు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకొని గడువులోగా పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని వారు తెలిపారు. పన్నులను మున్సిపల్ కార్యాలయము నందు గాని, శివానగర్ పార్కు నందు గల సచివాలయంలో గాని, ఎస్బిఐ మెయిన్ బ్రాంచ్ పక్కన గల జేజేఆర్ నగర్ సచివాలయంలో గాని, ఎల్పీ సర్కిల్ అన్నా క్యాంటీన్ పక్కన గల సచివాలయం నందు గాని, లక్ష్మీ నగర్ సచివాలయం నందు గాని, పార్థసారధి నగర్-2 సచివాలయము నందు లేదా ఆన్లైన్ నందు పనులను చెల్లించవచ్చునని వారు తెలిపారు. పన్నులు సకాలంలో చెల్లించి నపుడే పట్టణం అభివృద్ధికి సాధ్యమవుతుందని వారు స్పష్టం చేశారు.

## ఆదర్శ పాఠశాలలో పరీక్ష తేదీ మార్పు

**- ప్రిన్సిపాల్ ఆర్ పద్మశ్రీ**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్ట ణంలోని గుట్ట కింద పల్లె వద్ద గల ఆదర్శ పాఠశాల (మోడల్ స్కూల్) 2025- 26 విద్యా సంవత్సరంలో ఆరవ తరగతి లోకి నిర్వహించబడే ప్రవేశ పరీక్ష ఈనెల 20వ తేదీ కాకుండా 21వ తేదీకి ప్రభుత్వ ఆదేశాల మేరకు మార్చబడినదని ప్రిన్సిపాల్ ఆర్. పద్మశ్రీ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈ నెల 21వ తేదీ ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహించబడే ప్రవేశపరీక్షకు హాజరుకావాలని తెలిపారు. విద్యార్థులు తమ హాల్ టికెట్స్ ను ఆన్లైన్లో ద్వారా (వెబ్సైట్స్) పొందవచ్చు గాని తెలిపారు. కావున తల్లిదండ్రుల యొక్క విద్యార్థులు గమనించాలని వారు తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**రోద్ధం, మేజర్ న్యూస్ :** బొక్సాంపల్లి వద్ద 220 కేవీ అత్యవసర మరమ్మతులు కారణంగా శుక్రవారం రోద్దం మండల పరిధి లోని విద్యుత్ ఉప కేంద్రాలు రోద్దం, తురకల పట్నం, రాగి మేకలపల్లి, పెద్దమంతూరు, విద్యుత్ ఉప కేంద్రాల పరిధిలోని గల గ్రామాల్లో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ అధికారి ఏడిఈ తెలిపారు. వినియోగదారులు సహకరిం చాలని కోరారు

## రోడ్డు ప్రమాదంలో బెంగళూరు వాసి మృతి

**పెద్దవడుగూరు మేజర్ న్యూస్** బెంగళూరుకు చెందిన మహేష్ కుమార్ 47 బెంగళూరులో ఒక ప్రైవేట్ కంపెనీలో మేనేజర్ గా పని చేస్తూ తన స్నేహితులతో కలిసి సిక్కం రాష్ట్రంలో విహారయాత్రకు ద్విచక్ర వాహనాలపై వెళ్లి పర్యటన ముగించుకొని తిరుగు సొంత గ్రామానికి వెళ్తూ ఇలా రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన అనంతపురం జిల్లా పెద్దవడుగూరు మండలం గుత్తి అనంతపురం సమీపంలో 44వ జాతీయ రహదారిలో గురువారం తెల్లవారుజామున చోటుచేసుకుంది ఎస్సై ఆంజనేయులు తెలిపిన వివరాల మేరకు బెంగళూరుకు చెందిన ఇతను స్నేహితులతో కలిసి విహారయాత్రలో భాగంగా సిక్కిం రాష్ట్రంలో పర్యటించిన అనంతరం వాహనంలో ఇంటికి తిరిగి వస్తున్న సమయంలో ఇక్కడికి రాగానే గుర్తుతెలని వాహనం ఢీకొని వెళ్లడంతో మహేష్ కుమార్ అక్కడికక్కడే మృతి చెందాడు ఇతను భార్య తనూజ ఒక కుమారుడు కుమార్తె ఉన్నారు ఎస్సై ఆంజనేయులు ఘటన స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరుపై ఆరా తీశారు వెనుక నుంచి మరో వాహనం ఢీకొనడం వల్లనే తన సోదరుడు మృతి చెందాడని మృతిని అన్న సోమశేఖర్ పోలీసులత ఎదుట ఆరోపించారు ఆయన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు



## బాధిత రైతుకు ముంటిమడుగు కేశవరెడ్డి ఆర్థిక సహాయం

**గార్లదిన్నె మేజర్ న్యూస్ న్యూస్** మండలం పెనకచర్ల గ్రామంలో ఈ సాయంత్రం పిడుగు పాడి మాల చిదంబ రయ్య కి చెందిన 13 జీవలు మృతి చెందడంతో విషయం తెలుసుకున్న శింగనమల నియోజకవర్గం ద్విసభ్య కమిటీ సభ్యుడు ముంటిమడుగు కేశవరెడ్డి తక్షణ ఆర్థిక సహాయ పదివేలు అందజేశారు ఈ సందర్భంగా కేశవరెడ్డిమాట్లాడుతూ ఇలా ప్రకృతి వైపరీత్యాల వల్ల ముగా జివలు మృతి చెందడం బాధాకరం అని తెలిపారు అధైర్యపడకండ అండగవుంటామని భరోసా కల్పించారు .ఈ కార్యక్రమం లో పెనకాచెర్ల గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు





## ఆదర్శ పాఠశాల ప్రవేశ పరీక్షలో స్వల్ప మార్పు

**ప్రిన్సిపాల్ సర్వేశ్వరి**

**రామగిరి మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాల రామగిరి 2025 - 26 విద్యా సంవత్సరములో 6 వ తరగతిలోనికి ప్రవేశము కొరకు ప్రవేశ పరీక్ష తేదీ 20.04.2025 నుండి 21.04.2025 నకు మార్చబడింది అని రామగిరి ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ సర్వేశ్వరీ ఒక ప్రకటనలో తెలిపారు.ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్ రామగిరి నందు 2025-2026 విద్యా సంవత్సరమునకు '6' వ తరగతి లో విద్యార్థులను చేర్చుకొనుటకై తేది.20.04 .2025 (ఆదివారము) నాడు జరగబోవు ప్రవేశ పరీక్ష ఈస్టర్ పర్వదినం సందర్భంగా తేది.21.04.2025 నకు మార్చబడినది. కావున దయచేసి ఈ ప్రవేశ పరీక్షతేదీ మార్పుని గమనించి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు 21.04.2025(సోమవారం) న ఉ.10-00 గం.ల నుండి మ. 12-00 గం. ల వరకు నిర్వహించబడే ప్రవేశ పరీక్షకు రామగిరి మోడల్ స్కూల్ నందు హాజరుకాగలరు. విద్యార్థులు హాల్ టికెట్స్ ని తమ వెంట తెచ్చుకోవాలని ప్రిన్సిపల్ సర్వేశ్వరి తెలియజేశారు.

## నసనకోట ముత్యాలమ్మ ఆలయంలో వేలం పాట



**రామగిరి మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా రామగిరి మండలం నందు ప్రఖ్యాతి గాంచిన శ్రీ నసనకోట ముత్యాలమ్మ దేవత దేవస్థానం నందు గురువారం రూములు మరియు మిశ్రమ బియ్యం, బేడలు మొదలగువాటికి బహిరంగ వేల ము జరపగా మూడు బ్లాకులు రూములకు 32 లక్షల 17000 వేలు రూపాయలు మరియు బియ్యం, బేడలు లకు 12 లక్షల 50 వేల రూపాయలు మొత్తం కలిపి 44,67,000 /- ఆదాయం వచ్చింది అని ఆలయ ఈవో వెంకటేశ్వర్లు తెలియజేశారు.సదురువేలమునకు దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ వన్నూరు స్వామి , నాలుగు గ్రామాల ప్రజలు పాల్గొనడం జరిగినది.

## ధర్మవరం కళాకారులకు గిన్నీస్ వరల్డ్ రికార్డ్సులో స్థానం



**ధర్మవరం మేజర్ న్యూస్:** హైదరాబాద్ కోటిలోని తెలంగాణ సారస్వత పరిషత్లో భారత్ ఆర్ట్స్ అకాడమీ వారు 2023లో నిర్వహించిన గిన్నీస్ వరల్డ్ రికార్డ్ కార్యక్రమంలో పేర్లు నమోదైనా ధర్మవరం నాట్యకళాకారులకు గిన్నీస్వరల్డ్ రికార్డ్స్ ను అందుకున్నారు. ఈ మేరకు గురువారం ధర్మవరం లలిత నాట్యకళానికేతన్ గురువులు బాబుబాలాజీతో 12 మంది శిష్యులకు వచ్చిన రికార్డ్స్ ను కూచిపూడి గురువులు శేషుబాబు చేతులమీదుగా అందజేశారు. అదేవిధంగా సినీ, సీరియల్ నటి జ్యోతిరెడ్డి చేతులమీదుగా కూడా రామలాలిత్య గిన్నీస్ వరల్డ్ రికార్డ్ను అందుకున్నారు. అనంతరం గురువులు బాబూబాలాజీనిర్వాహకులు సన్మానించారు.

## పరిశుద్ధమైన తాగునీరు అందించడం మంత్రి లక్ష్యం

**- ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటుకు భూమి పూజ -మంత్రి కార్యాలయ ఇన్చార్జ్ హరీష్ బాబు.**

**ధర్మవరం మేజర్ న్యూస్:** గ్రామాల్లో ప్రతి ఒక్కరికి పరిశుద్ధమైన తాగునీటిని అందించడమే ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ లక్ష్యం అని మంత్రి కార్యాలయం ఇన్చార్జ్ హరీష్ బాబు పేర్కొన్నారు. మండలంలోని పోతుకుంట గ్రామంలో గురువారం సంస్కృతి సేవాసమితి ఆధ్వర్యంలో రివర్స్ ఆస్మోసిస్ ప్లాంట్‌కు హరీష్ బాబు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు పరిశుద్ధమైన త్రాగునీరు అందించడం మంత్రి ముఖ్య లక్ష్యం. వారి మార్గదర్శకత్వం, అహర్నిశ కృషి వల్లే ఈ మంచి పని కార్యరూపానికి కార్యరూపం దాల్చిందన్నారు. ఈ ఆర్వో ప్లాంట్ ద్వారా గ్రామంలో త్రాగునీరు సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుందని ఆయన పేర్కొన్నారు., ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ఇది ఒక ముఖ్యమైన మైలురాయి, గ్రామస్తులు మంత్రి సహకారానికి మరియు సంస్కృతి సేవాసమితికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు., ఈ శుద్ధి నీటి ప్లాంట్ ద్వారా తమ ఆరోగ్య భద్రతకు తోడ్పాటు లభిస్తుందన్న నమ్మకంతో హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు గ్రామాన్ని మరింత పురోగతిపథంలో నడిపించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పోతుకుంట రాజు, సూరి, బిల్లే శ్రీనివాసులు, సుబ్బారావు పేట పవన్ కుమార్ రెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# బీసీ బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేసిన డిడి

నంబలపూలకుంట, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని బీసీ బాలుర వసతి గృహాన్ని వెనుకబడిన తరగతుల జిల్లా సంక్షేమ శాఖ అధికారిని ( డిడి) నిర్మల జ్యోతి గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్లోని వంటగదిని, ఆహార పదార్థాలు తనిఖీ చేశారు. అనంతరం మెనూ ప్రకారం ఆహార పదార్థాన్ని అందిస్తు న్నారా? అని విద్యార్థు లను అడిగి తెలుసుకు న్నారు. వసతి గృహంలో వివిధ రకాల సౌకర్యాల పట్ల విద్యార్థులతో మాట్లాడారు. 4- 9వ తరగతి వరకు 32 మంది విద్యార్థులకు గాను 22 మంది విద్యార్థులు హాజర య్యారు. అనంతరం డి డి నిర్మల జ్యోతి విలేకరుల తో మాట్లాడుతూ జిల్లా మొత్తం 57 మంది వార్డెన్లకు గాను 28 నుండి వార్డెన్లు మాత్ర మే ఉన్నారు. 29 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కదిరి డివిజన్లో 15 మంది వార్డులకు గాను ఐదు మంది వార్డెన్లు మాత్రమే ఉన్నారు. వసతి గృహ మార మ్మత్తులకు ప్రతిపా దనలు చేసి పై అధికారులకు పంపాము. వసతి గృహమునందు ఖాళీగా ఉన్న నాలుగో తరగతి సిబ్బందిని పొరుగు సేవల ద్వారా త్వరలో నియామ కాలు చేపడతా మన్నారు. ఏ బి సి డబ్ల్యూ ఎప్పటి కప్పుడు వస్తే గృహాన్ని తనిఖీ చేసి వారి వారి సమస్యలను ఎప్ప టికప్పుడు పరిష్కారం చేస్తున్నామని తెలియ జేశారు. విద్యార్థి సంఘాల నాయకు లకు కూడా నిజమైన సమస్యలను తన దృష్టికి తెచ్చినట్లైతే పరిష్కారం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ రామాంజ నేయులు, ఇబ్బంది పాల్గొన్నారు.



## బస్సు ఢీ కొనడంతో వ్యక్తికి తీవ్ర గాయాలు



అమరాపురం మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కనకన పల్లి గ్రామం వద్ద గురువారం సాయి విద్యానికేతన్ బస్సును డ్రైవర్ లేకపోవడంతో ఉపాధ్యాయుడు నిర్లక్ష్యం తో బస్సును నడపడంతో బసవనపల్లి పల్లి గ్రామానికి చెందిన నరసింహ మూర్తి కి తీవ్ర గాయాలయ్యాయి. స్థానిక ప్రజలు తెలిపిన వివరాల మేరకు సాయి విద్యా నికేతన్ ప్రవేట్ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు నిర్లక్ష్యపు డ్రైవింగ్ తో ద్విచక్ర వాహదరుడిని ఢీకొనడంతో వ్యక్తికి తీవ్ర గాయల య్యాయన్నారు. అనంతరం .క్షత గాత్రుడు నరసింహ మూర్తి కి తీవ్ర గాయాలు కావడంతో 108 ద్వారా మడకశిర ప్రభుత్వ ఆసుపత్రికి స్థానికులు తరలించారు.

## నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ ధ్యేయం - డీఈఓ



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లావ్యాప్తంగా కార్పొరేట్ పాఠశాల లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్య మైన విద్యను అందించడమే ప్రభుత్వ ధ్యేయ మని జిల్లా విద్యాశాఖ అధికారి కృష్ణప్ప తెలిపారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని గోకులం ప్రాథమిక పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్థానిక విద్యాశాఖ అధికారితో కలిసి పాఠశాలలో ఇటీవల తిరిగి పాఠశాలలో చేరిన విద్యార్థుల వివరాలు పరీక్షలు జరుగుతున్న తీరు ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ పాఠశాలను ఆదర్శ ప్రాథమిక పాఠశాలగా మారుస్తున్నామని తరగతికి ఒక ఉపాధ్యాయులు ఉంటారన్నారు. పాఠశాల పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచినందుకు ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులను కూడా డీఈవో అభినందించారు. విద్యార్థులతో అభ్యాసన సామర్థ్యాలను స్వయంగా పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజనం పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు ఖాదర్ వలీ, ప్రసాద్, సాయినాథ్ శర్మ, ఉపాధ్యాయులు రాధా రాణి, పివి రమణారెడ్డి, రామ్మోహన్ రెడ్డి, ఎం ఆర్ సి సిబ్బంది రామ్మోహన్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములోని ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలంటూ ఎన్ ఎం యు ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. గురువారం డిపో ముందు జెండాలు చేత పట్టి నిరసన తెలిపారు. డిపో అధ్యక్షుడు శివశంకర్ అధ్యక్షతన జరిగిన ఈ నిరసనలో నాయకులు మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగుల సమస్యలపై ఎండికి 38 డిమాండ్లతో కూడిన వినతిపత్రం గత నెల 25న అందజేయడం జరిగిందన్నారు. సమస్యల పరిష్కారంలో యాజమాన్యం విఫలమైనందున నిరసనలు చేపట్టాల్సి వచ్చింది అన్నారు. ఈ నిరసన ధర్నా కార్యక్రమంలో జోనల్ ఉపాధ్యక్షుడు ఎస్. శంకర్, జిల్లా అధ్యక్షుడు శ్రీరామ్ నాయక్, కార్యదర్శి షబ్బీర్, రీజనల్ నాయకులు కేశప్ప, రవితేజ, తిరుపతమ్మ, ఈశ్వరయ్య, గంగులయ్య, నూర్ మహమ్మద్, ఎస్. వి. నారాయణ, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా క్షయ వ్యాధి సర్వే..



తలుపుల, మేజర్ న్యూస్ : తలుపుల పి హెచ్ సి పరిధిలోని ఉడుములకుర్తి హెచ్ డబ్ల్యు సి కు సంబంధించిన సోమల వాండ్ల పల్లి, ఇందుకూరి పల్లి, చిన్నపల్లిపల్లెల నందు గురువారం ఇంటింటి క్షయ వ్యాధి సర్వేను వైద్య సిబ్బంది చేయడం జరిగింది. ఈ సర్వే నందు 13 శాంపిల్స్ సేకరించారు. ఈ సర్వే నందు ఇంటింటా తిరుగుతూ ఇంట్లో ఎవరైనా దగ్గు ఉన్నవాళ్ల సాయంత్రం పూట జ్వరం వస్తోందా? అని అడుగుతూ అవసరమైన వారి దగ్గర శాంపిల్స్ సేకరించడం జరిగింది. ఈ సర్వే లో ఎస్ టి ఎల్ ఎస్ విజయ్ కుమార్, ఎం ఎల్ హెచ్ పి.శ్రావణి, ఆరోగ్య కార్యకర్త నాగలక్ష్మి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## వారపు సంత వేలం

### - హక్కును దక్కించుకున్న వీ.యం బాషా



నల్లచెరువు, మేజర్ న్యూస్ :మండల కేంద్రంలో ప్రతి గురువారం నిర్వహించే వారపు సంత హక్కులను ఒక సంవత్సరం పాటు పొందుటకు ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు కార్యదర్శి నరేష్ కుమార్ ఆధ్వర్యంలో సచివాలయం -1 యందు బహిరంగ వేలంపాట నిర్వహించారు. మొత్తం వేలం పాటలో 9 మంది పాల్గొనగా, మండల కేంద్రానికి చెందిన వీ.యం భాష. హెచ్చు పాట దారునిగా 55,300 రూపాయలు హక్కులు పొందారు. వేలంపాట దారులు. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మల మారెమ్మ జాతర మహోత్సవం

### - హాజరైన వైయస్ఆర్ పార్టీ స్టేట్ జాయింట్ సెక్రటరీ వై ఎస్ రవిషేఖర్ రెడ్డి.నాయకులు



గుడిబండ మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని గ్రామంలో వెలసిన తుమ్మల మారమ్మ జాతర బ్రహ్మోత్సవా లలో భాగంగా గురువారం అమ్మవారికి అర్చకులు విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి పార్టీ స్టేట్ జాయింట్ సెక్రెటరీ రవి శేఖర్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు, తొలుతగా నాయకులకు వారు ఘనంగా స్వాగతం పలుకుతూ, శాలువా కప్పి పూలమాలలు వేసి సన్మానించారు. అనంతరం నాయకులు తుమ్మల మారమ్మ ను దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.. మహా మంగళహార తి తీర్థ ప్రసాదాలను అర్చకులు వారికి అందజేశారు. ఈ కార్యక్ర మంలో.అమరా పురం సర్పంచ్ వాగేష్, వైసిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సంరక్షణపై గర్భవతులకు అవగాహన..

కదిరి టౌన్, మేజర్ న్యూస్: ఆరోగ్య సంరక్షణ పట్ల గర్భవతులు అవగాహన కలిగి ఉండాలని కదిరి ప్రాజెక్టు ఐసీడీఎస్ సూపర్వైజర్ మమత పేర్కొన్నారు. గురువారం కదిరి పట్టణంలోని అమీన్ నగర్ ఒకటవ అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన ఆరోగ్య సంరక్షణ పై అవగాహన సదస్సు నిర్వహించారు. గర్భ వతులు సమతుల్య ఆహారం తీసుకోవాలని, సమతుల్య ఆహారంలో ప్రోటీన్లు, కార్బోహైడ్రేట్లు, కొవ్వులు, విటమిన్లు, ఖనిజాలు ఉండాలని ఆమె తెలియజేశారు. పండ్లు, కూరగాయలు, బలవర్ధకమైన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. గర్భిణీ స్త్రీలు తగినంత నీరు తీసుకోవడం వల్ల శరీరానికి అవసరమైన పోషకాలు అందిస్తుం దని ఆమె పేర్కొన్నారు. క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవా లని సూచించారు. గర్భిణీ మహిళలు బ్లడ్ టెస్టులు చేయిం చుకోవాలి, బ్లడ్ టెస్టులు గర్భిణీ స్త్రీల రక్తంలో ఐరన్, హిమోగ్లోబిన్ స్థాయిలను పరిశీలించడానికి సహాయ పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ఆదెమ్మ, పి.భాగ్యమ్మ, అంజలి తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి విజయవంతం చేయండి

లేపాక్షి, మేజర్ న్యూస్ : లేపాక్షి మండల కేంద్రం లో 14వ తేదీన భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా లేపాక్షి మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతి జై భీమ్ ర్యాలీ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున లేపాక్షి మండల వ్యాప్తంగా ఉన్న దళితులు, అంబేద్కర్ అభిమానులు, బహుజనవాదులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా జరగాలని తలంచినున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు ముందస్తుగా ప్రతి గ్రామాన్ని సందర్శించి, ప్రతి గ్రామం నుంచి దళితులు, అంబేద్కర్ అభిమానులు పెద్ద ఎత్తున 14వ తేదీ లేపాక్షి మండల కేంద్రానికి తరలివచ్చే విధంగా దిశానిర్దేశం చేయుటకు లేపాక్షి మండల ఎమ్మార్పీఎస్ అధినాయకత్వం రేపు అనగా గురువారం సాయంత్రం మీ గ్రామానికి విచ్చేయుచున్నారు. సమావేశాల్లో మీరు, మీ గ్రామంలోని దళిత యువత, అంబేద్కర్ అభిమాన వర్గం కచ్చితంగా పాల్గొని మీ సూచనలు సలహాలు అందించి, అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని దిగ్విజయం చేయుటకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## పారిశుద్ధ్య పనులు పరిశీలించిన ఎంపీడీవో



పరిగి మేజర్ న్యూస్: గ్రామపంచాయతీలో స్థానిక సిబ్బంది నిర్వహిస్తున్న పారిశుద్ధ్య పనులను ఎంపీడీవో శ్రీధర్ గురువారం పరిశీలించారు. ఉదయం ఎనిమిది గంటలకే కొడిగేనహళ్లి గ్రామపంచాయతీ పరిధిలోని సిబ్బంది నిర్వహిస్తున్న పారిశుద్ధ్య పనులను కార్యదర్శి అరుణతో కలిసి పరిశీలించారు. వీధులలో చెత్తను ప్రతిరోజు తొలగించడం, కాలువలను శుభ్రం చేయడం తప్పనిసరిని, ప్రతి వీధి పరిశుభ్రంగా కనిపించాలని సిబ్బందికి సూచించారు. గ్రామంలోని ప్రజలతో మాట్లాడుతూ ప్రతి ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని, పంచాయతీ సిబ్బంది చెత్తను సేకరించే వాహనాల తమ వద్దకు వచ్చినప్పుడు చెత్తను సిబ్బందికి అప్పగించాలని అవగాహన కల్పించారు. గ్రామపంచాయతీ సిబ్బంది చెత్తను సేకరించి గార్బే షెడ్డకు తరలించి సంపదను సృష్టించే ప్రక్రియను ముమ్మరం చేయాలని సూచించారు.

## సాఫ్ట్ స్కిల్స్‌పై ఉచిత శిక్షణ కార్యక్రమం

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి మండల పరిధిలోని జగరాజుపల్లి మంగళకర డిగ్రీ కళాశాల లో డిగ్రీ మూడవ సంవత్స రము చదువుతున్న విద్యార్థులకు సాఫ్ట్ స్కిల్స్ పై ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ కుమార్ తెలిపారు.ఈ ఉచిత శిక్షణ 30 రోజులు పాటు ఉంటుందని,డిగ్రీ 3వ సంవత్సరం అభ్యసిస్తున్నటువంటి విద్యార్థుల కోసం బెంగళూరు కు చెందినటువంటి "ఉన్నతి ఆర్గనైజేషన్ యునెస్ట్ "మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సాఫ్ట్ స్కిల్స్ పైన ఉచిత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ బాబు మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు మంచి ఉన్నత స్థానానికి పర్సనాలిటీ డెవలప్మెంట్, సాఫ్ట్ స్కిల్స్ కమ్యూనికేషన్ స్కిల్స్ , తెలియజేశారు. అలాగే సాఫ్ట్ స్కిల్ ట్రైనర్ అయినటువంటి బాలాజీ నాయక్ ని కళాశాల కరెస్పాండెంట్ ,సురేష్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ, ఆర్య ప్రకాష్ ఏ ఓ జయ చంద్రా రెడ్డి అధ్యాపక బృందం తదితరులు అభినందించారు.

# మహిళల స్వయం ఆర్థిక అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యం

## - మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణా కేంద్రాలను ప్రారంభించిన మంత్రి సవితమ్మ

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** మహిళలు స్వయంగా ఆర్థిక అభివృద్ధి సాధింపచేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యంమని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ తెలిపారు. గోరంట్ల పట్టణంలోని సచివాలయం 4 నందు మహిళలకు ఉచిత కుట్టు మిషన్ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మకి కూటమి నాయకులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమం ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి సవితమ్మ మాట్లాడుతు బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రతి నియోజకవర్గంలో టైలరింగ్ శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి ఆర్థికంగా వెనుకబడిన బీసీల మహిళలందరికీ ఉచితంగా టైలరింగ్ శిక్షణ ఇచ్చి మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు అందజేస్తామని ఆమె తెలిపారు. గోరంట్ల మండల వ్యాప్తంగా 6 ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి, 90 రోజుల పాటు శిక్షణ ఇస్తున్నామని, శిక్షణ అనంతరం ప్రతి మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు అందజేస్తామని మంత్రి సవితమ్మ పేర్కొన్నారు. ప్రజలకిచ్చిన ప్రతి హామీని నెరవేర్చడమే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం



పనిచేస్తుందని, ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లు పెంచి అందిస్తున్నాం. దీపం పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నాం. ఉచిత ఇసుకను అందజేస్తున్నామని, ఈ ఏడాది పాఠశాలలు తెరిచే సమయానికి తల్లికి ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి రూ.15వేలు చొప్పున అందించేలా తల్లికి వందనం పథకాన్ని అమలు చేయనున్నామని, త్వరలోనే మహిళకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం కల్పిస్తున్నామని, అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు రూ.20వేలు అందిస్తామని తెలిపారు. జలజీవన్ మిషన్ లో బాగంగా 14 కోట్ల రూపాయలతో మండలం వ్యాప్తంగా ఇంటింటికి తాగునీరు అందిస్తామని తెలిపారు. మండలం వ్యాప్తంగా 13 లక్షల రూపాయల నిధులతో 42 పశువుల తాగునీటి తొట్టీలను నిర్మిస్తున్నామన్నారు. త్వరలో కొలింపల్లి నుండి గుంటిపల్లి గ్రామం వరకు, అదే విదంగా ఎర్రయగారిపల్లి నుండి మేరెడ్డిపల్లి గ్రామం రోడ్ పూర్తీ చేస్తామని మంత్రి తెలిపారు.

**వైసీపీ నాయకులతో అభివృద్ధిపై చర్చకు సిద్ధం :** రాష్ట్రంలోను, పెనుకొండ నియోజకవర్గంలో కూటమీ ప్రభుత్వం ఏర్పడిన 9 నెలల అభివృద్ధి, గత వైసిపి 5 సంవత్సరాల అభివృద్ధి పై చర్చకు సిద్ధమని మంత్రి సవితమ్మ సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మారుతీ, ఎంపిడిఓ నరేంద్ర కుమార్, జిల్లా శిక్షణ ఇంచార్జ్ రవి నాయక్, జిల్లా కార్యదర్శి దేవా నరసింహప్ప, కన్వీనర్ సోముశేఖర్, కార్యదర్శి అశ్వార్థరెడ్డి, బాలకృష్ణ చౌదరి, నరేష్, పచ్చ అశోక్, హరి, నీడి మామిడి, ఉత్తమరెడ్డి, కన్నారెడ్డి, రూషధేయుదు, చంద్ బాషా, ఫిరోజ్, ఉమర్ ఖాన్, శ్రీనివాస్, గిరి ధర్ గౌడ్, బెల్లల చంద్ర, మనోహర్, నరసింహమూర్తి, తిరుపాల్ తో పాటు అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పోలీసు పిల్లలకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం

## - జిల్లా ఎస్పీ పి.జగదీష్ - ఘనంగా పోలీస్ రక్షక్ ప్రీ - ప్రైమరీ స్కూల్ మూడవ వార్షికోత్సవం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** పోలీసు పిల్లలకు మెరుగైన సౌకర్యాలతో పాటు నాణ్యమైన విద్య అందించడమే జిల్లా పోలీసుశాఖ లక్ష్యమని జిల్లా ఎస్పీ పి.జగదీష్ వెల్లడించారు. స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో గురువారం పోలీస్ రక్షక్ ప్రీ - ప్రైమరీ స్కూల్ మూడవ వార్షికోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ గారు పాల్గొని ప్రసంగించారు. పిల్లల అభివృద్ధిలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. ప్రయివేట్ పాఠశాలల కంటే మెరుగ్గా ఇక్కడ పాఠశాలను నిర్వహించడం జరుగుతోందన్నారు. విద్యతో పాటు సైకర్యాలు కూడా మెరుగ్గానే ఉన్నాయన్నారు. ఆర్డీటీ వారి సహకారంతో స్పానిష్ లాంగ్వేజ్ కూడా అదనంగా పిల్లలకు నేర్పిస్తున్నామన్నారు. చిన్న వయస్సులో అయితే మంచిగా నేర్చుకుని మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకునే వీలుంటుందన్నారు. చదువులతో పాటు పిల్లలకు ఆటలు ముఖ్యమన్నారు. బాల్యం నుండే చదువుతో పాటు క్రీడలు, ఆటలకు అలవాటు పడేలా ఇటు ఉపాధ్యాయులు... అటు తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ స్కూలు పిల్లలకు వితరణగా వంద సెట్లు ప్రకారం డిజిటల్ స్లేట్స్, క్రేయన్స్ , పెన్సిల్స్ , పెన్స్ , నోట్స్ బుక్స్ ఈసందర్భంగా అందజేసిన డిస్కవరీ అనంతపురం సంస్థ నిర్వాహకులు అనిల్ ను జిల్లా ఎస్పీ అభినందించారు. డిజిటల్ స్లేట్స్ వల్ల పిల్లలకు ఎన్నో




ఉపయోగాలు ఉన్నాయని ఎస్పీ వివరించారు. అంతేకాకుండా... జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్లలో హెల్మెట్ బ్యాంకు ఏర్పాటుకు డిస్కవరీ అనంతపురం సంస్థ నిర్వాహకులు అనిల్ ముందుకు రావడం ముదావహమన్నారు. ప్రతీ పోలీసు స్టేషన్లో 15 హెల్మెట్లు ప్రకారం అందుబాటులో ఉంచడం... పోలీసు స్టేషన్ నుండీ బయట విధులకు వెళ్లే సమయంలో సదరు హెల్మెట్ బ్యాంకులోని హెల్మెట్లను ధరించి తిరిగి చేరుకున్నాక పోలీసు స్టేషన్లో ఉంచే విధంగా చర్యలు తీసుకున్నారు. జిల్లా పోలీసుశాఖకు వితరణగా సేవలు అందిస్తున్న డిస్కవరీ అనంతపురం సంస్థ నిర్వాహకులు అనిల్ ను... పోలీస్ రక్షక్ ప్రీ - ప్రైమరీ స్కూల్ స్పానిష్ టీచర్ మరియు స్కూలు సిబ్బందిని అభినందించడమే కాకుండా ఎస్పీ గారు సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు డి.వి.రమణమూర్తి, ఇలియాజ్ బాషా (ఏ.ఆర్ )... డీఎస్పీలు వెంకటేశులు, రవిబాబు, శ్రీనివాస్, నీలకంఠేశ్వరరెడ్డి (ఏ.ఆర్) , సి.ఐ లు ధరణీకిశోర్, క్రాంతికుమార్, డిస్కవరి అనంతపురం సంస్థ నిర్వాహకులు అనిల్, దేవానంద్, ఆర్ ఐ లు పవన్ కుమార్ , మధు, రాముడు, జిలాలా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, లక్ష్మినారాయణ, పిల్లల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది పాల్గొని పిల్లలను ఆశీర్వదించారు.

# జగన్ ప్రభుత్వంలో జరిగిన అవినీతిపై సమగ్ర దర్యాప్తు

## - అక్రమాలకు పాల్పడినట్లు రుజువైతే చట్టరీత్యా కఠిన చర్యలు - ప్రజాదర్బార్ లో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు



రాయదుర్గం, మేజర్ న్యూస్ : గత ఐదేళ్ల జగన్ మోహన్ రెడ్డి ప్రభుతంలో జరిగిన అవినీతి, అక్రమాలు, మోసాలపై సమగ్ర దర్యాప్తు జరిపించి బాధ్యులపై చట్టరీత్యా చర్యలకు ఉపక్రమించేలా అధికారులను ఆదేశించనున్నట్లు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు స్పష్టం చేశారు. మండలపరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా గురువారం నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో రూరల్ పరిధిలోని వివిధ గ్రామాల నుండి అనేక మంది తరలివచ్చి నేరుగా ఎమ్మెల్యేకు అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్జీదారుడి అర్హతను బట్టి సమస్యలను పరిష్కారిస్తామని ఆయన వెల్లడించారు. ప్రతి సోమవారం అన్ని శాఖల అధికారులతో పిర్యాదుల దినోత్సవం నిర్వహిస్తుండగా, ప్రజా ప్రతినిధులు కూడా వారానికి ఒకసారి ప్రత్యేకంగా అర్జీలు స్వీకరించే కార్యక్రమం రూపొందించినట్లు తెలిపారు. ప్రభుత్వం వెనువెంటనే స్పందిస్తుందన్న నమ్మకంతో ప్రజలు కూడా విరివిగా అర్జీలు ఇస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం పై ప్రజలు పెట్టుకున్న ఆశలకు అనుగుణంగా పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీఓ కొండన్నతో పాటు వివిధ శాఖల అధికారులు, టీడీపీకి మండల కన్వీనర్ హనుమంతు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చేర్మెన్ గా ప్రకటించ బడిన గొడిశల పల్లి హనుమంతరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చేర్మెన్ ఎస్.కె. మల్లికార్జున, పోట్ల రవి, ఇతర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణ దుర్గం, శెట్టూరు, కంబదూరు,
బ్రహ్మసముద్రం, యాడికి, అమడగూరు,
గుడిబండ, అమరాపురం, కనగానపల్లి

# కర్ణాటక పోలీసుల అదుపులో చైన్ స్నాచింగ్ దొంగ

అగళి మేజర్ న్యూస్: మండల పరిధిలోని తొణసనపల్లి గ్రామంలో జనవరి నెలలో వృద్ధురాలైన అమ్మాజక్క మెడలో బంగారు మాంగల్యం చైన్ ను లాక్కెళ్ళిన దొంగ కర్ణాటక రాష్ట్రం చళ్ళ కె ర పోలీస్ స్టేషన్లో పోలీసులు పట్టుకుని జైలుకు పంపినట్లు విశ్వాసనీయ సమాచారం మేరకు తెలిసింది. దొంగను పట్టుకొని తమదైన శైలిలో పోలీసులు విచారణ చేయగా ఆంధ్ర రాష్ట్రంలో తొనసనపల్లి గ్రామంలో అమ్మాజక్క మెడలోని బంగారు మాంగళ్యం చైను ను తానే లాక్కెళ్ళినట్లు ఒప్పుకున్నట్లు తెలిపాడు. ఈ క్రమంలో అమాజక్క కు చెందిన 20 గ్రాముల బంగారు చైను కూడా కర్ణాటక పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

తాగడానికి మంచి నీళ్లు కావాలని ఒంటరిగా ఉన్న వృద్ధురాలు అమ్మ జక్క ఇంటికి వచ్చిన ఇద్దరు దుండగులు ఒకరు వాహనం పైనే ఉండగా మరో వ్యక్తి వాహనం దిగి ఇంటి వద్దకు వచ్చి నీళ్లు కావాలని అడిగాడు. నీళ్ల చెంబును ఇప్పించుకొని నీళ్లు తాగి వెనుదురిగి ఇంటిలోకి వెళుతుండగా మెడలో ఉన్న బంగారం మాంగళ్యం చైను ను లాక్కొని వెళ్ళాడు. ఆమె వెంటనే తేరుకుని కేకలు వేయడంతో పక్కనే ఉన్నవారు అతడిని వెంబడించడానికి ప్రయత్నించారు. అయితే అప్పటికే మరో వ్యక్తి సిద్ధంగా ఉంచుకున్న ద్విచక్ర వాహనం ఎక్కి పరారయ్యారు.

ఈ మేరకు అమ్మాజక్క అగళి పోలీస్ స్టేషన్ కు వెళ్లి 20 గ్రాముల బంగారం మాంగల్యం చైన్ ను గుర్తుతెలియని దుండగులు లాక్కెళ్ళినట్లు ఫిర్యాదు చేసింది. ఈ క్రమంలో దొంగ నీళ్లు తాగిన చెంబుపై పడిన ఫింగర్ ప్రింట్స్ ను అగళి పోలీసులు రికార్డుల్లో నమోదు చేశారు. కర్ణాటకలో పోలీసులకు పట్టుబడిన దొంగ చేతి వే ళ్లతో ఫింగర్ ప్రింట్ తో మ్యాచ్ చేయగా సరిపోలినట్లు తెలిసింది. త్వరలో అమ్మాజక్కకు చెందిన బంగారు మాంగల్యం చైన్ ను అప్పగించే పనిలో పోలీసులు ఉన్నారు.

### మద్యం షాపుల విషయంలో

# ముఖ్యమంత్రి ఆదేశాలు అమలు జరగడం లేదు

**ప్రభుత్వాలు మారుతున్నా గాని అధికారుల తీరు మారడం లేదు**

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ జగదీష్**



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్:** గుంతకల్లు పట్టణంలో స్థానిక బిటి పక్కిరప్ప భవన్ నందు సిపిఐ పట్టణ పార్టీ ఆధ్వర్యంలో పత్రికా విలేకరులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశనికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ జగదీష్ పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు అమలు జరగడం లేదు. చంద్రబాబు నాయుడు పదే పదే మద్యం దుకాణాలు నిర్దేశిత సమయాల్లోనే పనిచేయాలి, బెల్టు షాపులు పెట్టకూడదని, మద్యం ఎమ్మార్పీ ధరకే అమ్మాలని చెప్పేవారు. కానీ టైంను నిర్ణయించి అమలు జరపడం లేదు. అదే విధంగా ఎమ్మార్పీ రేటు కన్నా అధికంగా మద్యం అమ్ముచున్నారు. బెల్ట్ షాపులు ప్రతి గల్లీలోనూ గ్రామంలోనూ నడుస్తున్నాయి. ఇక ఆఖరుకు కర్ణాటక మద్యం కూడా ఏరులై ప్రవహిస్తోంది. ప్రతి మద్యం షాపు బారులా నిర్వహిస్తున్నారు. ఎక్సైజ్ అధికారుల అవినీతికి అంతులేకుండా పోయింది. ప్రజల సమస్యలపై మాట్లాడడానికి వెళ్తే ప్రతిపక్ష నేతలకు ఈ ప్రభుత్వ అధికారులు స్టాఫ్ లేదు అనే సాకలు మాత్రం చెబుతున్నారు. ఈ ఎన్డీఏ ప్రభుత్వం వాట్సాప్ లో 200 సేవలు ప్రజలకు అందిస్తున్నాం అని గొప్పలు చెప్పుకుంటూ తిరుగుతున్నారు. ఈ ప్రజాప్రతినిధులు ప్రజల అభివృద్ధిపై దృష్టి పెట్టడం లేదు. ఎమ్మెల్యే హెూదాలో ఉన్నవారికి ప్రజలపై ఇంకిత దృష్టి పెట్టడంలో చాలా వైఫల్యం చెందుతున్నారు. ఒక్క ఉరవకొండ నియోజకవర్గంలో మాత్రం ఆ ఎమ్మెల్యే అభివృద్ధిపై దృష్టి పెట్టి, పైగా వివాద రహితంగా ఉంటూ, ఎలాంటి అవినీతి ఆరోపణలు లేకుండా పనులు చేసుకుంటూ పోతున్నారు. ఆంధ్ర రాష్ట్రంలో ప్రభుత్వాలు మారుతున్నాయి. గానీ అధికారులు తీరు మాత్రం ఏ మాత్రాన మారడం లేదు. ప్రజా సమస్యల పరిష్కారంలో మార్పు కనిపించాలి. గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి ఖచ్చితమైన మార్పు కనిపించాలి. రాష్ట్ర నికి అభివృద్ధి వైపు నడిచే విధంగా తీసుకువెళ్లాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి గోవిందు, నియోజకవర్గ కార్యదర్శి వీరభద్రస్వామి, సహాయ కార్యదర్శి మహేష్, పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, మండల కార్యదర్శి రాము రాయల్, ఏఐటియుసి మండల అధ్యక్ష కార్యదర్శులు తలారి సురేష్, ఈశ్వరయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకట్ నాయక్, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

### జీవానంద పాఠశాల

# గుర్తింపు రద్దు చేయాలి

**ఫీజుల పేరిట విద్యార్థుల తల్లిదండ్రులను వేధిస్తున్న జీవానంద పాఠశాల సిబ్బంది**

**వైయస్సార్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు పురుషోత్తం రాయల్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అమర్నాథ్ రెడ్డి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలోని జీవానంద పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని వైయస్సార్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు పురుషోత్తం రాష్ట్ర కార్యదర్శి అమర్నాథ్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మవరం పట్టణంలోని జీవానంద పాఠశాల వారు విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను ఫీజుల పేరిట వేధిస్తున్నారని తెలిపారు. అదే విధంగా విద్యార్థులను విద్యార్థులతో తల్లిదండ్రులకు కల్లబొల్లి మాటలు చెప్పి మీకు విద్యా సంవత్సరం ప్రారంభం లోనే మా పాఠశాలలో అడ్మిషన్ చేసుకుంటే మీకు ఫీజు కన్సెషన్ ఉంటుందని చెప్పి పాఠశాలలో చేరిన తర్వాత మీరు మొత్తం ఫీజు కట్టాలి అని విద్యార్థులను, విద్యార్థుల తల్లిదండ్రులను వేధిస్తున్నారు. అదేవిధంగా జీవానంద పాఠశాల యాజమాన్యం వారు ఎక్కడ ఉంటారు ఇక్కడ పాఠశాలలో ఏదైనా విద్యార్థులకు ప్రమాదం జరిగితే కనీసం విద్యార్థుల బాగోలు తెలుసుకునే వారు కూడా లేరు గతంలో సందర్భాలలో విద్యార్థులు ఆ పాఠశాలలో ఇబ్బందులు గురి అయిన కూడా కనీసం అక్కడ ఉండటం సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులకు విద్యార్థులకు భరోసా కల్పించడం లేదు. అదేవిధంగా విద్యా సంవత్సరం ప్రారంభం కాకమునుపే రంగురంగుల కరపత్రాలతో ముందస్తు అడ్మిషన్లు మరియు పాఠ్యపుస్తకాల పేరిట విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తూ వేలకు వేల ఫీజులో వసూలు చేస్తున్నటువంటి పాఠశాల పైన తక్షణమే జిల్లా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలి అదేవిధంగా ధర్మవరం పట్టణంలో ఉన్నటువంటి విద్యార్థి శాఖ అధికారులకు అనేక సందర్భాల్లో వినతిపత్రాలు అందజేసిన కూడా వారు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని తెలియజేశారు. లేనిపక్షంలో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు శ్రీకారం చెబుతామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ విద్యార్థి విభాగం నాయకులు దివాకర్, గణేష్, మహమ్మద్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# నీతి నిజాయితీకి నిలువుటద్దం సీఐ కుమార్

**-బదిలీపై వెళ్లడం బాధాకరం**

**- వీడ్కోలు కార్యక్రమంలో స్టేషన్ మాస్టర్ చల్లా నరసింహనాయుడు**



**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం రైల్వే ఆర్పిఎఫ్ సిఐగా పనిచేసిన బోయ కుమార్ నీతి నిజాయితీకి నిలువుటద్దమని అటువంటి వ్యక్తి తమకు అత్యంత సన్నితుహితులని అటువంటి వ్యక్తి బదిలీపై వెళ్లడం బాధాకరమని రైల్వే స్టేషన్ మాస్టర్ చల్ల నరసింహనాయుడు పేర్కొన్నారు. ఆర్ పి ఎఫ్ సి ఐ బోయ కుమార్, కానిస్టేబుళ్లు రామ్ కుమార్, మహేష్ బదిలీపై వెళ్లడంతో వారికి ఘన సన్మాన కార్యక్రమం స్టేషన్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి క్యాటరింగ్ నిర్వాహకులు బొట్టు కిష్ట, జింకల రాజన్న పూజ మొబైల్ సాయి లింగప్ప వీరన్నలు ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్ఎంఆర్ చల్లా నరసింహనాయుడు, సిఎండబ్ల్యూ ఎస్ఎస్సి మార్కండేయులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రైల్వేలో వివిధ శాఖలకు చెందిన అధికారులు సిబ్బంది వారిని ఘనంగా వీడ్కోలు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. నరసింహనాయుడు మాట్లాడుతూ సిఐ బోయ కుమార్ విధుల పట్ల బాధ్యతగా పనిచేస్తూ స్టేషన్లో అందరి మన్ననలు పొందడం అందులోనూ తనకు ఎంతో సన్నిహితులుగా ఉండడం ఎంతో ఆనందించదగ్గ విషయం అన్నారు. అటువంటి వ్యక్తి బదిలీపై చిత్తూరు జిల్లాకు వెళ్లడం బదిలీలో. వెళ్లడం బాధాకరమన్నారు. అయితే ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి బదిలీలు మూడు సంవత్సరాలకు ఒకసారి తప్పకుండా. అదేవిధంగా కానిస్టేబుల్ రామ్ కుమార్ అనంతపురానికి మహేష్ సికింద్రాబాద్కు బదిలీపై వెళ్లడం జరుగుతోందన్నారు. వీరు రైల్వేస్టేషన్లో తమ విధులను నిక్కచ్చిగా వ్యవహరిస్తూ పలువురి మన్ననలు పొందడం అదో ప్రత్యేక అనుభూతి అన్నారు. మీరు స్థానంలో వచ్చే అధికారులు సిబ్బంది కూడా తన విధులను బాధ్యతగా నిర్వహిస్తారనే అపారమైన నమ్మకం అందరిలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్స్ రోహిత్ కుమార్, కోటేశ్వరరావు, ఏఎస్ఐలు యాదయ్య, వెంకట్రావు ఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా జిఎం శేఖర్ జన్మదిన వేడుకలు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులుగా జిఎం శేఖర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. పుట్టినరోజు సందర్భంగా మంజుల ఉమెన్ అనాథ ఆశ్రమంలో గోరంట్ల మండల భారతీయ జనతా పార్టీ నాయకులు పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనాథ ఆశ్రమంలో ఉన్న వృద్ధుల మధ్యలో కేక్ కట్ చేసి వారికి పళ్లు, బ్రెడ్లు పంపిణీ చేయడం జరిగింది. వారితో మాట్లాడుతూ వారి మధ్యన పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉంది అని ఈ సందర్భంగా ఇంత మంది పెద్దల ఆశీర్వాదం లభించటం నా అదృష్టం గా భావిస్తున్నానని శేఖర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, సూరి, బొట్టు శీనా, శంకర్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, వెంకట చలం, బిజెపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## ఉద్యోగుల భద్రతకోసం 1/2019 సర్క్యులర్‌ను అమలుచేయాలి



**-ఎన్ఎంయు ఆధ్వర్యంలో ధర్నా**

**ధర్మవరం మేజర్ న్యూస్:** ఉద్యోగుల భద్రత కోసం 1/2019 సర్క్యులర్ ను వెంటనే అమలు చేయాలని నేషనల్ మజూర్ యూనియన్ రీజనల్ నాయకులు మోహన్ డిమాండ్ చేశారు.రాష్ట్ర కమిటి పిలుపు మేరకు ఆర్టీసీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం గురువారం ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మోహన్ మాట్లాడుతూ... ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం పలు మార్లు వినతిపత్రాలు అందజేసిన యాజమాన్యం పట్టించుకోలేదన్నారు. అక్రమ సస్పెన్సన్, రిమూవల్ ఆపాలని, ఈహెచ్ఎస్ స్థానంలో పాతవైద్య విధానాన్ని పునరుద్దరించాలని, గ్యారేజ్ ఉద్యోగుల అపరిష్కృత సమస్యలు పరిష్కరిం చాలని,మహిళా ఉద్యోగులకు ప్రభుత్వ జీఓ ప్రకారం పిల్లల సంరక్షణ కోసం సెలవులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గతనాలుగేళగా నిలిచిపోయిన ప్రమోషన్నును ఇవ్వాలని, అనారోగ్యసమస్యలతో బాదపడుతున్న ఉద్యోగులకు ఓడీ డ్యూటీలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంయూ జోనలా నాయకులు ఏఎస్ రావు, రీజనల్ నాయకులు నాగప్ప, దుర్గాప్రసాద్, గ్యారేజ్ అధ్యక్ష, కార్యదర్శులుకుమార్,హరి, డిపో నాయకులు హనుమాన్,మధు.ప్రభాకర్, వైవీఎన్ రెడ్డి, పీఎస్బన్, గోపాల్, మంజునాథ్, మహిళా నాయకులు కోమలాదేవి పాల్గొన్నారు.

## వీర హనుమాన్ విజయాత్ర ను విజయవంతం చేయండి

**- రాయల్ రంగ**



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** హనుమాన్ జయంతి సందర్భంగా విశ్వహిందూ పరిషత్ మరియు బజరంగ్దళ్ ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీన శనివారం ఉదయం 9 గంటలకు బైక్ ర్యాలీలో పాల్గొనవలసిందిగా రాయల్ రంగ కోరడమైనది. రాయల్ రంగ మాట్లాడుతూ పాత గుంతకల్లు బీరప్ప గుడి దగ్గర నుంచి కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానం వరుకు హనుమాన్ విజయయాత్ర బైక్ ర్యాలీకి ప్రతి ఒక్క హిందూ బంధువులందరు భారీ సంఖ్యతో హాజరై ర్యాలీని విజయవంతం చేసి శ్రీ ఆంజనేయస్వామి వారి కృపకు పాత్రులు కాగలరని రాయల్ రంగా తెలియజేశారు.

## శివక్రిష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం




**నార్పల,మేజర్ న్యూస్ :**నార్పల ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ మహిళలకు శివక్రిష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.నార్పల ప్రభుత్వ వైద్యశాలలో నిర్వహించిన వైద్య పరీక్షలకు హాజరైన గర్భిణీ స్త్రీలకు శివక్రిష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మెన్ బొందలవాడ శివక్రిష్ణచౌదరి ఆధ్వర్యంలో ఉచిత భోజన సదుపాయం కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు రమేష్, సూరి, రవిచంద్ర, నాగరాజు,పెద్దన్న పాల్గొనడం జరిగింది.

# గిరిజనులకు అన్యాయం జరిగితే మా దృష్టికి తీసుకురండి

**-జిల్లా గిరిజన నాయకులకు జాతీయ ఎస్టీ కమిషన్ చైర్మన్ అంతార్ సింగ్ ఆర్య సూచన**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ లోని గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యల పైన ముఖ్యంగా సత్య సాయి జిల్లాలో నల్లమడ మండలం కు సంబంధించి నాలుగు గ్రామాలకు చెందిన దాదాపు 160 ఎకరాల భూమిని ఒక అగ్రకులానికి చెందిన స్థానిక నాయకుడు ఆక్రమించాలని చూడడంతో ఢిల్లీలోని జాతీయ ఎస్టీ కమిషన్ చైర్మన్ అంతర్ సింగ్ ఆర్య , మెంబర్ హుస్సేన్ నాయక్ ను అనంతపురం జిల్లా గిరిజన నాయకులు గురువారం కలిసి వినతి పత్రం అందజేశారు. నాయకులతో జాతీయ ఎస్టీ కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ గిరిజన జాతికి ఎక్కడ అన్యాయం జరిగిన జాతీయ ఎస్సీ కమిషన్ దృష్టికి తీసుకురావాలని గిరిజనులకు అన్యాయం జరిగితే ఎటువంటివారినైనా ఉపేక్షించబమని తెలిపారు. మీలాంటి గిరిజన సంఘం నాయకులు కూడా సమాజంలో బయటకు వచ్చి గిరిజన జాతి అభివృద్ధి చెందే కార్యక్రమం చైతన్యపరిచే కార్యక్రమాలు చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో



గిరిజన సంఘం నాయకులు దుంగవత్ రమేష్ నాయక్, ఆంజనేయులు నాయక్ , ఏబీవీఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు, జి వి ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు శివశంకర్ నాయక్ , లాయర్ విశ్వనాథ్ నాయక్, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి



**హిందూపురం మేజర్ న్యూస్:** – ఆంధ్రప్రదేశ్ ప్రజా రవాణా ట్రాన్స్పోర్ట్ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం ఏపీఎస్ ఆర్టీసీ డిపోలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జోనల్ కార్యదర్శి శ్రీ ఎం చెన్నారెడ్డి పాల్గొని మాట్లాడుతూ 1/19 సర్కులర్ యధావిధిగా అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని., మెరుగైన ఈ హెచ్ ఎస్ విధానాన్ని అమలు చేయాలనీ, మెడికల్ లీవ్ కమిటేషన్ ఇచ్చి ప్రతి నెల జీతం ఇవ్వాలని, మహిళా కండక్టర్ ల సమస్యలు పరిష్కరించాలని, గ్యారేజ్ కార్మికులు సమస్యలు పరిష్కరించాలని, మహిళలు కి చైల్డ్ కేర్ సెలవులు ఇచ్చి న్యాయం చెయ్యాలని, అన్ని సమస్యలు పరిష్కారం చెయ్యాలని లేని యెడల రాష్ట్ర కమిటీ ఆదేశాలు పాటించి పెద్దఎత్తున నిరసన కార్యక్రమం చేసి వారు ఆదేశించే ఏ కార్యక్రమము అయినా డిపో కమిటీ చేయడానికి సిద్ధంగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజా రెడ్డి, రీజినల్ జాయింట్ సెక్రెటరీ విజయలక్ష్మి ,రీజినల్ ఉపాధ్యక్షులు వలి సాబ్ , డిపో అధ్యక్షులు రంగనాథ్ , డిపో కార్యదర్శి వెంకటేష్ ,డిపో వర్కింగ్ ప్రెసిడెంట్ బాబా ఫక్రుద్దీన్ , డిపో ట్రెజరర్ రవిచంద్ర ,గ్యారేజ్ అధ్యక్షులు రాంప్రసాద్ ,గ్యారేజ్ కార్యదర్శి రవికుమార్ ,పెద్ద ఎత్తున డిపో నాయకులు ఉద్యోగులు పాల్గొని ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## హస్తినలో మాజీ ఎమ్మెల్యే కాపు



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** రాయదుర్గం మాజీ ఎమ్మెల్యే మాజీ, విప్ కాపు రామచంద్రారెడ్డి ఢిల్లీ కి వెళ్లారు. హస్తినలో భారతీయ జనతా పార్టీ కేంద్ర కార్యాలయంలో గురువారం నిర్వహించిన వక్ఫ్ సవరణ చట్టం 2025 గురించి జరిగిన వర్క్ షాప్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున సదస్సులో రాయదుర్గం మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్ర రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు భారతీయ జనతా పార్టీ ఎప్పుడు ముందుండి పేద ప్రజల పక్షాన అభివృద్ధి ధ్యేయంగా దేశ ప్రజలును అభివృద్ధి వైపు తీసుకెళుతుందన్నారు. ఈ సందర్భంగా వర్క్ షాప్ లో పాల్గొని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన నాయకుల తో ఆయన సంభాషించినట్లు వివరించారు.

## మేకకు హెర్నియా ఆపరేషన్



**శింగనమల,మేజర్ న్యూస్** :శింగనమల మండల కేంద్రానికి చెందిన మేకల కాపరి రామాం జనేయులు మందలోని మేకకు కొన్ని రోజుల నుండి ఉదర కుహర కండ రం తెగిపోయి కడుపు లోని పేగులు తెగి చర్మం కిందికి జారాయి. మేక ప్రాణపాయ స్థితిలో వుండడంతో మేకల కాపరి ప్రాంతీయ పశు వైద్యశాలకు మేకను తరలించారు. డాక్టర్ పద్మనాభం పరీక్షించి ఉదర కండరం తెగిపోవడం వలన లోపల ప్రేగులు కిందికి జారీ చర్మం కింద ఇలా గడ్డలాగా తయారవుతుందని, ఆపరేషన్ ద్వారా దీన్ని సరి చేయవచ్చని, దీన్ని హెర్నియా అని పిలుస్తారని తెలిపారు. మేకకు శస్త్ర చికిత్స నిర్వహించి మేకకు కావలసిన ఫ్లూయిడ్స్, యాంటీబయాటిక్స్, అనాలజేసిక్స్, మరియు యాంటీ హిస్టమిన్స్ అందించినట్లు తెలియజేశారు. ఈకార్యక్రమంలో రజియా బేగం, నారాయణస్వామి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## మెప్మా ఆర్పిల సమస్యలు పరిష్కరించాలి

**ఏఐటీయూసీ డిమాండ్**



**హిందూపురం మేజర్ న్యూస్:**– పట్టణంలోని మెప్మా ఆర్పీలు వారి సమస్యల గురించి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వినతి పత్రం సిఎంఎం గంగులయ్య కి వినతి పత్రం అందించడం జరిగింది. అనంతరం ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ ఆర్పీలకు పని ఒత్తిడి పెరిగిందని, జీతం మాత్రం పెరగలేదని ఆర్పిల ఖాతాలలోకి నేరుగా జీతాలు వేయాలని, ఉద్యోగ భద్రత ఆర్పిలకు కల్పించాలని, ఆర్పీల పట్లరాజకీయ వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి హిందూపూర్ తాలూకా కార్యదర్శి మారుతి రెడ్డి మరియు ఆర్పీల అసోసియేషన్ అధ్యక్షురాలు నాగలక్ష్మి, కార్యదర్శి ఆసియా భాను, కోశా ధికారి ఐషా , ఉపాధ్యక్షురాలు సుమతి, రాధిక, సహాయ కార్యదర్శిలు శారద, అలివేలమ్మ, రాధా, జ్యోతి, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ముచ్చుకోటలో పల్లెకు పోదాం..

**తాడిపత్రి మేజర్ న్యూస్ :** పెద్దపప్పూరు మండల పరిధిలోని ముచ్చుకోట గ్రామంలో గురువారం బిజెపి నాయకులు పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ఇన్చార్జ్ మైదుకూరు ఆంజనేయులు, వై శివయ్య ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి మోదీ నాయకత్వంలో అమలవు తున్న కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి కేంద్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం అనేక పథకాలను అమలు చేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## బిల్లు చెల్లించమంటే కర్రలతో లైన్ మెన్‌పై దాడి

**- ఇద్దరిపై కేసు నమోదు చేసిన పోలీసులు**

**లేపాక్షి, మేజర్ న్యూస్:** కరెంట్ బిల్లు చెల్లించి రసీదు తీసుకోవాలని లైన్ మెన్ శివారెడ్డి పేర్కొనడంతో వినియోగదారుని కుమారుడు ఆసిఫ్ కర్రలతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. గురువారం ఈ సంఘటన లేపాక్షి మండలం పులమతి పంచాయతీ పరిధి లోని చోటుచేసుకుంది. పంచాయతీలోని యస్ఆర్ఎంయు కాలనీకి చెందిన హసీఫ్, షాహీనా గత వారం రోజులుగా విద్యుత్ బిల్లు కట్టలేదు. విద్యుత్ బిల్లు కోసం లైన్ మెన్ తో పాటు వారి సిబ్బంది విద్యుత్ కనెక్షన్ కట్ చేశారు. అయితే గురువారం ఉదయం ఎప్పటి లాగానే విద్యుత్ బిల్లు చెల్లించాలని లైన్మెన్ డిమాండ్ చేశారు. దీంతో రెచ్చిపోయిన వినియోగదారులు ఇద్దరు లైన్ మెన్ పై కట్టె తో దాడి చేయడమే కాకుండా లైన్మెన్ ద్విచక్రవాహనం ను కిందికి పడేసి పగులు గొట్టాడు. అక్కడున్న వారు వెంటనే స్పందించి ఇరువురికి సర్ది చెప్పి పంపించారు. ఈ విషయంపై లేపాక్షి యస్ఐ నరేంద్ర ను వివరణ కోరగా లైన్మెన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వారిపై కేసు నమోదు చేశామని తెలిపారు..

## గాలి వానకు నేలకొరిగిన మొక్కజొన్న పంట

**- ఆవేదన వ్యక్తం చేస్తున్న అన్నదాతలు**



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాయదుర్గం మండలంలో బుధవారం రాత్రి కురిసిన చిన్నపాటి వర్షం, ఈదురు గాలులకు చేతికొచ్చిన మొక్కజొన్న పంట నేలకొరిగింది. ఆరుగాలం శ్రమించి పండించిన పంట చేతికందే సమయంలో నేలపాలు కావడం తో రైతులు ఆవేదన వ్యక్తంచేశారు. మండలంలోని కాశీపురం , కొండాపురం, నాగిరెడ్డిపల్లి, ఆవులదట్ల , వజ్రహొన్నూరు, రాయంపల్లి , బిఎన్ హళ్ళి తదితర గ్రామాల్లో బుధవారం రాత్రి కురిసిన అకాల వర్షానికి మొక్క జొన్న పంటకు నష్టం వాటిల్లినట్లు రైతులు హనుమంతు, రామాంజనేయులు, గురుమూర్తి , సోమశేఖర్ , మనోహర్ నాయుడు తెలిపారు. ఎకరాకు రూ. 20 వేల నుండి 30 వేల రూపాయలు పెట్టుబడి పెట్టి చేతికి వచ్చిన పంట కళ్ళముందే విరిగి కిందికి పోవడంతో తీవ్ర నష్టం జరిగినట్లు రైతులు వాపోయారు. అదేవిధంగా ఆవులదట్ల గ్రామంలో తిప్పేస్వామి నాయక్ అనే రైతుకు చెందిన మామిడి తోటలో ఈదుగాలులకు మామిడి కాయలన్ని రాలిపోయినట్లు వాపోయారు. సంబందిత అధికారులు స్పందించి ఆదుకోవాలని పంట నష్టపోయిన రైతులు కోరారు.

## బిజేపి ఆధ్వర్యంలో పల్లెకు పోదాం కార్యక్రమం

**శింగనమల,మేజర్ న్యూస్ :**భారతీయ జనతా పార్టీ శింగనమల నియోజకవర్గం అసెంబ్లీ కో కన్వీనర్ కుందూ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పల్లెకి పోదాం కార్యక్రమంలో నరేంద్ర మోడీ చేసిన పనుల గురించి శనగలగూడూరు గ్రామంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత బియ్యం సక్రమంగా అందుతున్నాయా లేదా అడిగి తెలుసుకున్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకము సక్రమంగా నిర్వహిస్తున్నారా, నాలుగు నెలలకు ఒకసారి ఖాతాలో 2 వేల రూపాయలు పడుతున్నాయ లేదా, స్త్రీలకు విశ్వకర్మ యోజన పథకం ద్వారా కుట్టు మిషన్లు, ఉచిత గ్యాస్ కనెక్షన్లు, రైతులకు సబ్సిడీ లో ఎరువులు , క్రిమి సంహారక మందులు,విత్తనాలు , ప్రభుత్వ హాస్పిటల్ లో , సచివాలయాల్లో, భరోసా కేంద్రాల్లో, సంక్షేమ పథకాలు జరుగుతున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మునగనూరు ధనుంజయ రెడ్డి,కుళ్ళాయప్ప,రామచంద్రారెడ్డి, మూలి హరినాథ్ రెడ్డి కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.






## ప్రజల సమస్యల పరిష్కారానికి గ్రామ సభలు మంచి వేదిక

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఈనెల 12 నుండి ప్రతి పంచాయతీలో జరుగు గ్రామ సభలలో ఓటు ఉన్న ప్రతి పౌరుడు పాల్గొనాలని, సమస్యలపై ప్రశ్నించి, ఎవరి సమస్యలు వారే పరిష్కరించుకోవాలని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు కే. అల్తాఫ్ అన్నారు. గ్రామ సభలు పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధికి మూల స్తంభాలు, ప్రజలు స్థానిక సమస్యల పైన వ్యక్తిగత సమస్యల పైన ప్రశ్నించి, చర్చించి, పరిష్కరించుకోవడానికి ప్రభుత్వాలు కల్పించిన హక్కు అని, గ్రామసభలను విజయవంతం చేయాలని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక ఆధ్వర్యంలో పాపంపేట ఐదవ సచివాలయం పరిధిలోని వీధులలో ప్రచారం చేస్తూ గ్రామసభలపై ఈఇంటింటా అవగాహన కార్యక్రమం నిర్వహించారు.జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. సాంబశివుడు మాట్లాడుతూ గ్రామ స్థాయి నుండి సుపరిపాలన అభివృద్ధి చెందాలని పంచాయతీ రాజ్ చట్టంలో 73వ సవరణ ద్వారా ఏర్పడిన రాజ్యాంగ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది దీని ద్వారా రాష్ట్రస్థాయిలో లేదా జాతీయస్థాయిలో ఉన్నట్టే అట్టడుగు స్థాయిలో ప్రజాస్వామ్యాన్ని స్థాపించడానికి పరిరక్షించడానికి ఈ చట్టం ఎంత దోహదం చేస్తున్నదని దీన్ని ప్రతి పౌరుడు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కే.సుబ్బరాయుడు, టివి రెడ్డి, సదాశివ, ఈశ్వరప్ప, కెవిఎన్ ప్రసాద్, తిరుపాలు, చాంద్ బాషా, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పిడుగు పడి 10 గొర్రెలు మృతి



గార్లదిన్నె మేజర్ న్యూస్ : మండలం పరిధిలోని పెనకచర్ల గ్రామంలో ఎస్సీ కాలవ దగ్గర గురువారం సాయంత్రం 4 గంటలకు గొర్రెల కాపరి చిదంబరప్పకు చెందిన ఎనిమిది గొర్రెలు, రెండు మేకలు పిడుగు పడి మృత్యువాత పడ్డాయి. బాధితుడు చిదంబరప్ప అప్పు తెచ్చి గొర్రెలు పెంచుకుంటున్నాడు. దాదాపు రూ. రెండు లక్షల వరకు నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి ఆర్థిక సాయం చేయాలని బాధితుడు కోరారు.

## ప్రతి ప్రభుత్వ కార్యాలయంలోనూ అంబేద్కర్ జయంతి నిర్వహించాలి

### - ఆర్డీవోకు ఎస్సీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకుల విజ్ఞప్తి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని ఈనెల 14న అనంతపురం డివిజన్ పరిధిలోని ప్రతి ప్రభుత్వ కార్యాలయంలోనూ కచ్చితంగా నిర్వహించేలా చూడాలని ఆర్డిఓ కేశవ నాయుడును ఎస్సీ మున్సిపల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు సి తిరుపాలు కోరారు. గురువారం ఆర్డిఓ కేశవ నాయుడును ఆయన ఛాంబర్ లో ఎస్సీ మున్సిపల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ యూనియన్ నాయకులు కలిసి 14న నిర్వహించునున్న జై భీమ్ ర్యాలీ కరపత్రాలను విడుదల చేశారు. తిరుపాలు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రచించి... సంక్షేమ ఫలాలు, రిజర్వేషన్లు అందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన ప్రతి ఒక్కరు స్మరించుకోవలసిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మున్సిపల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, ఎం అజయ్ బాబు , ఉపాధ్యక్షులు కె ఆర్ సురేష్ బాబు , ట్రెజరర్ ఎం. ఓబులేసు, బాలు రామంజి, ఈశ్వరయ్య రామంజి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# పార్కిన్సన్స్ వ్యాధిని ముందస్తుగా గుర్తిస్తే మేలు

### - ఏప్రిల్ 11న అంతర్జాతీయ పార్కిన్సన్స్ దినోత్సవం

### డా. సి. అనిల్,కన్సల్టెంట్ న్యూరో సర్జన్, కిమ్స్ సవీరా హాస్పిటల్, అనంతపురం



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్** :ప్రతి సంవత్సరం ఏప్రిల్ 11న నిర్వహించే ప్రపంచ పార్కిన్సన్స్ దినోత్సవం సందర్భంగా, పార్కిన్సన్స్ వ్యాధిని తొందరగా గుర్తించడం మరియు సమగ్ర చికిత్స ఎంతో కీలకం. పార్కిన్సన్స్ ఒక ప్రోగ్రెసివ్ న్యూరోలాజికల్ డిసార్డర్, ఇది ముందుగా కాస్త తక్కువ స్థాయిలో కంపనలు (ట్రెమర్లు)తో ప్రారంభమై, కాలక్రమంలో సమతుల్యత, సహజ కదలికలు మరియు ఇతర శరీర పనితీరుపై ప్రభావం చూపుతుంది. ప్రస్తుతం ఈ వ్యాధికి పూర్తిగా మాన్పించే చికిత్స అందుబాటులో లేకపోయినా, నిర్ధారణ మరియు చికిత్స రంగాల్లో వచ్చిన ప్రగతివల్ల బాధితుల జీవన ప్రమాణం ఎంతో మెరుగైంది.ఈ దినోత్సవం పార్కిన్సన్స్ వ్యాధిపై అవగాహన పెంపొందించడానికి, దానిపట్ల ఉన్న అపోహలను తొలగించడానికి, మరియు పరిశోధనలతో పాటు రోగనిర్మాణపరంగా తీసుకుంటున్న ముందడుగులను తెలియజేయడానికి మంచి అవకాశంగా నిలుస్తుంది.పార్కిన్సన్స్ వ్యాధిని తొందరగా గుర్తించడానికి కొన్ని ముఖ్యమైన లక్షణాలు ఇవే:విశ్రాంతి సమయంలో ఒక అవయవంలో వణుకు రావడంకదలికలు నెమ్మదిగా మారడం (బ్రాడీకినేషియా), చేతులు, కాళ్ళు, మొండెం బిగుద్ది ఉండటం, సమతుల్యతలో సమస్యలు (పోస్టురల్ ఇన్‌స్టబిలిటీ)మాటలలో మార్పు (నిస్సారంగా లేదా మృదువుగా మారడం)రాయడం చిన్నదిగా మారడంవాసన గుర్తింపు తగ్గడం, ఈ లక్షణాలను తొందరగా గుర్తించడం ద్వారా మెడికేషన్, జీవనశైలిలో మార్పులు మరియు కొన్నిసార్లు శస్త్రచికిత్స వంటి మార్గాలను త్వరితంగా ప్రారంభించవచ్చు. ఇది వ్యాధి పురోగమనాన్ని నెమ్మదిగా చేస్తుంది మరియు లక్షణాలను సమర్థవంతంగా నియంత్రించడానికి సహాయపడుతుంది. కిమ్స్ సవీరా హాస్పిటల్, అనంతపురం లో పార్కిన్సన్స్ రోగులకు ఒక సమగ్ర వైద్య విధానం అందుబాటులో ఉంది. ఇందులో న్యూరాలజిస్ట్‌లు, న్యూరోసర్జన్లు, ఫిజియోథెరపిస్టులు, ఆక్యుపేషనల్ మరియు స్పీచ్ థెరపిస్టులు కలిసి ప్రతి రోగికి ప్రత్యేకమైన చికిత్సా ప్రణాళిక రూపొందిస్తారు. పార్కిన్సన్స్ రోగులలో మందులు ఉపయోగపడని స్థితిలో డీప్ బ్రెయిన్ స్టిమ్యులేషన్ (%ణదీూ%) అనే శస్త్రచికిత్స ఒక మంచి ఎంపిక కావచ్చు. ఇది ట్రెమర్లు, బిగుద్దీ , నెమ్మదిగా కదలిక వంటి లక్షణాలను తగ్గించడంలో దోహదపడుతుంది. అయితే డిబిఎస్ కు అర్హత ఉన్నవారిని జాగ్రత్తగా ఎంపిక చేయాలి. ఈ ప్రపంచ పార్కిన్సన్స్ దినోత్సవం సందర్భంగా, ఎవరికైనా పై లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య సలహా తీసుకోవాలని నేను ప్రోత్సహిస్తున్నాను. రోగులు , వారి కుటుంబాలకు మానసిక సహాయం అవసరం, అందుకు వివిధ పార్కిన్సన్స్ సంస్థల ద్వారా ఎన్నో వనరులు అందుబాటులో ఉన్నాయి. పార్కిన్సన్స్‌పై పరిశోధనలో అగ్రగామిగా ఉండేందుకు, పరస్పర సహకారంతో ముందుకు సాగేందుకు మేము కట్టుబడి ఉన్నాము. అనంతపురం సహా సమీప ప్రాంతాల రోగులకు అత్యుత్తమ వైద్యం అందించేందుకు కిమ్స్ సవీరా హాస్పిటల్ నిరంతరం కృషి చేస్తోంది.

# మాజీ సీఎం జగన్‌పై అనుచిత వ్యాఖ్యలు తగవు

**రామగిరి ఎస్సై సుధాకర్ యాదవ్ పై ఘాటు వ్యాఖ్యలు చేసిన వైస్సార్సీపీ జిల్లా యస్సి సెల్ అధ్యక్షులు జమ్మనిపల్లి నరసింహ మూర్తి**



మడకశిర, మేజర్ న్యూస్ : రామగిరి ఎస్సై సుధాకర్ యాదవ్ ఒక పోలీస్ అధికారిగా కాకుండా కేవలం పరిటాల కుటుంబీకులు చెప్పిన విధంగా విధులు నిర్వహిస్తున్నట్లు యావత్ ప్రజానీకానికి స్పష్టంగా కనిపిస్తోందని జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జమానిపల్లి నరసింహామూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాధ్యతయుతమైన పోలీస్ అధికారిగా బీసీలకు, ఎస్సీ, ఎస్టీ మరియు బడుగు బలహీన వర్గాలకు ప్రజలకు రక్షణ కల్పించాల్సింది పోయి కేవలం ఒక వర్గానికే మీరు పని చేస్తున్నటువంటి తీరును ఖండిస్తున్నామన్నారు. మాజీ సీఎం జగన్ ను ఏకవచన పదజాలంతో మాట్లాడడం మీ స్థాయికి తగదన్నారు. గతంలో కూడా ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పోలీసులను గుడ్డలు ఊడదీసి కొట్టిస్తా, తోలు తీస్తా, ఖబర్దార్ ఇలా అనేకమైనటువంటి మాటలు మాట్లాడారని ఆయన గుర్తుచేశారు . ప్రస్తుత మంత్రివ అచ్చం నాయుడు ఏకంగా పోలీసులు పందికొక్కుల తినడానికి వచ్చారా ఇక్కడికి అని పోలీస్ వ్యవస్థనే హేళన చేసి మాట్లాడినటువంటి సందర్భంలో మీరు ఆరోజు నోరు మెదపలేదన్నారు..ప్రజలు వివిధ రూపాల్లో చెల్లించిన పన్నుతో జీతాలు తీసుకుంటున్నారు అలాంటి సమయంలో పార్టీలకతీతంగా విధులు నిర్వహిస్తూ చట్టాన్ని ప్రజాస్వామ్యాన్ని కాపాడవలసిన బాధ్యత పోలీసులపై ఉందన్నడంలో ఎలాంటి సందేశం లేదన్నారు. నీతి నిజాయితీతో పని చేసే పోలీస్ అధికారులకు ఎప్పటికీ ప్రజల్లో మంచి అధికారిగా గుర్తింపు గౌరవం ఉంటుంది. కేవలం తెలుగుదేశం పార్టీ పెద్దల మెప్పు పొందడానికి ఇలా మీరు చేస్తున్నటువంటి తీరును వైయస్సార్ పార్టీ జిల్లా ఎస్ఎస్ఎల్ తరపున తీవ్రంగా ఖండిస్తున్నాం అని ఆయన తెలిపారు.

## భర్తను కడతేర్చిన భార్యకు జీవితఖైదు... రూ. వెయ్యి జరిమాన

### - అనంతపురం అడిషనల్ 7 వ సెషన్స్ జడ్జీ కోర్టు తీర్పు వెలువరింపు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్** : యల్లనూరు మండలం శింగవరం గ్రామానికి చెందినబత్తిని సుమకుమారిని సుమారు 17 సం.రాలు క్రిందట స్థానిక అశోక్ నగర్ కు చెందిన రాజేంద్రప్రసాద్) కు ఇచ్చి పెళ్లి చేశారు. వీరి కాపురం కొన్ని రోజులు సవ్యంగా జరిగింది. వీరికి ఇద్దరు కూతుర్లు ఉన్నారు. భార్య అక్రమ సంబంధం భర్త కు తెలిసి మందలించాడు. భర్త ను అడ్డు తొలగించుకునేందుకు 02.11.2021 తేదీ రాత్రి 7 గంటల సమయంలో వారి ఇంటిలోనే బత్తిని సుమకుమారి తన భర్తను రోకలిబండ తో కొట్టగా అక్కడికక్కడే చనిపోయాడు. హతుని అన్న విజయ్ కుమార్ ఫిర్యాది మేరకు 02.11.2021 అప్పటి అనంతపురం1 టౌన్ సిఐ ప్రతాప్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అనంతపురం అడిషనల్ 7 వ సెషన్స్ జడ్జి కోర్టులో చార్జిషీటు దాఖలు చేశారు. ఈ కేసు లో గౌరవ జడ్జి శ్రీమతి హరిత గారు 15 మంది సాక్షులను విచారించి నేరం రుజువైనందున 10.04.25 తేదీన ముద్దాయికు జీవిత ఖైదులి జైలు శిక్ష .1000/- జరిమానా విధించారు. ఈ కేసు ను పీ పీ నాగరాజ బాబు ప్రాసిక్యూ షన్ తరపున వాదించారు. జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు కోర్టు మానిటరింగ్ సిస్టం సీ ఐ వెంకటేష్ నాయక్, అనంతపురం వన్ టౌన్ సిఐ రాజేంద్రనాథ్ యాదవ్ పర్యవేక్షణలో కోర్టు లైజన్ ఆఫీసర్ శ్రీనివాసులు, ఏఎస్సై సునీల్ కుమార్ ల ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుళ్లు సాక్షులను సకాలంలో కోర్టులో హాజరుపరచి, నిందితులకు శిక్ష పడేందుకు తమ వంతు కృషి చేశారు. వీరందర్నీ జిల్లా ఎస్పీ అభినందించారు.

## వైయస్ భారతి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఐటీడీపీ కార్యకర్త కిరణ్‌పై చర్యలు తీసుకోవాలి..

### టూ టౌన్ పోలీస్ స్టేషన్లో వైసిపి మహిళా విభాగం ఆధ్వర్యంలో ఫిర్యాదు

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సతీమణి వైయస్ భారతి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఐ టిడిపి కార్యకర్త చేబ్రోలు కిరణ్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా, మహిళా విభాగం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం అనంతపురం టూ టౌన్ పోలీస్ స్టేషన్లో చేబ్రోలు కిరణ్ కుమార్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. రాష్ట్రంలో రెడ్బుక్ రాజ్యాంగం అమలవుతోందని, రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైందన్నారు.

కార్యక్రమంలో వైస్సార్సీపీ సోషల్ మీడియా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ బాబా సలామ్, రాష్ట్ర సోషల్ మీడియా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మనుప్రీత్ రెడ్డి, వైస్సార్సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి, అధికార ప్రతినిధి కృష్ణవేణి, వైస్సార్సీపీ సోషల్ మీడియా అనంతపురం జిల్లా అధ్యక్షులు నరేంద్రనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బిసి కులాల మధ్య చిచ్చు పెట్టొద్దు...

## - రెండు వర్గాల మధ్య జరిగిన హత్యను రాజకీయ హత్యగా చిత్రీకరిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి
## - సుధాకర్ యాదవ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించం..
## - పాత్రికేయుల సమావేశంలో యాదవ సంఘం నేతలు

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : రాప్తాడు నియోజకవర్గంలో కోల్పోయిన తన ఉనికిని చాటుకునేందుకు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి రెండు వర్గాల మధ్య జరిగిన హత్యను కురుబ, యాదవ కులాల మధ్య చిచ్చు పెట్టేందుకు వాడుకోవడం సిగ్గుచేటు. నిజాయితీగల అధికారిగా పేరు ఉన్న ఎస్సై సుధాకర్ యాదవ్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో పాటు అనవసర ఆరోపణలు చేయడం తగదని యాదవ సంఘం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం అనంతపురం నక్క రామారావు యాదవ భవన్ లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో యాదవ సంఘం పెద్దలు మాట్లాడారు. పాపి రెడ్డి పల్లి లో జరిగిన కురవ లింగమయ్య హత్య విషయంలో రామగిరి ఎస్సైగా పనిచేస్తున్న సుధాకర్ యాదవ్ ని టార్గెట్ చేసి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. రామగిరి ఎంపీపీ ఎన్నికల్లో కూడా ఎస్సై సుధాకర్ యాదవ్ పై అసత్య ఆరోపణలు చేశారు. ఎస్ఐ సుధాకర్ యాదవ్ పై చేసిన వ్యాఖ్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇకనైనా వైసీపీ నాయకులు కురబలు యాదవులకు మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం మానుకోవాలని హితవు పలికారు. ఎమ్మెల్సీ అనంతబాబు డ్రైవర్ను హత్య చేసి డోర్ డెలివరీ చేస్తే జగన్ ఎందుకు పరామర్శించలేదని ప్రశ్నించారు. మరోసారి ఎస్ఐ సుధాకర్ యాదవ్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే యాదవ సామాజిక వర్గం చూస్తూ ఊరుకోదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు పరంధం యాదవ్, యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ కేశవ యాదవ్., నారాయణ స్వాములు, ఎస్ఎంఎస్ రాజగోపాల్ యాదవ్. బీసీ సురేష్ యాదవ్, జైపాల్ యాదవ్, బాలరాజ్ యాదవ్, భానుకోట లక్ష్మీనారాయణ యాదవ్, యువరాజ్ యాదవ్, రామకృష్ణ యాదవ్, బాలే పాలెం సంజీవ యాదవ్, అక్కులప్ప, గంగిరెడ్డి, అనిల్, శ్రీరాములు, మూర్తి, విశ్వనాథ్ పాల్గొన్నారు

# పదోన్నతులలో ప్రొహిబిషన్ హెడ్ కానిస్టేబుళ్లకు న్యాయం చేయండి

## -రాష్ట్ర ఎక్సైజ్ శాఖమంత్రి కొల్లు రవీంద్రకు జిల్లా అసోసియేషన్ నాయకుల విజ్ఞప్తి



అనంతపురము మేజర్ న్యూస్ :పదోన్నతులల్లో ప్రొహిబిషన్, ఎక్సైజ్ హెడ్‌కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లకు న్యాయం చేయాలని అనంతకు విచ్చేసిన రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి కొల్లు రవీంద్రకు జిల్లా అసోసియేషన్ నాయకులు గురువారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వన్ మ్యాన్ కమిషన్ సిఫార్సు మేరకు ప్రొహిబిషన్, ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ల పదోన్నతులల్లో నాన్ యూనిఫామ్ సర్వీసులో ఉన్న జూనియర్ అసిస్టెంట్లకు కాకుండా హెడ్‌కానిస్టేబుళ్ల క్యాడర్ల వారికి మాత్రమే పదోన్నతులు కల్పించాలని మంత్రిని కోరారు. 2017లో గత తెలుగుదేశ ప్రభుత్వ హయంలో ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ల పదోన్నతులలో జారీ చేసిన జివో నెం. 33, అయితే ఈ జివో స్ఫూర్తికి విరుద్ధంగా హెడ్‌కానిస్టేబుళ్ల క్యాడర్లకు అన్యాయం జరుగుతుందని, దీనిపై దృష్టి పెట్టాలని మంత్రిని కోరారు. ఇటీవల డిఆర్ కోటాలో ఖాళీ పోస్టులకు 44 మందికి అడహక్ పదోన్నతులు ఇవ్వగా, 29 మంది హెడ్‌కానిస్టేబుళ్లు, 15 మంది జూనియర్ అసిస్టెంట్లు పదోన్నతులు పొందుతున్నారన్నారు. ఇందులో జూనియర్ అసిస్టెంట్ల నుండి సబ్‌ఇన్‌స్పెక్టర్ల పొందిన వారు89 మంది ఉన్నారని, డిఆర్ కోటాలో పోస్టులో జూనియర్ అసిస్టెంట్ల సబ్ ఇన్‌స్పెక్టర్లుగా పదోన్నతులు పొందడంతో హెడ్ కానిస్టేబుళ్లకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. హెడ్‌కానిస్టేబుళ్లుగా ఫీల్డ్‌లో ఎంతో అనుభవమున్న వారికి సబ్ ఇన్‌స్పెక్టర్లుగా పదోన్నతి కల్పిస్తే ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా పనిచేసే అవకాశంతో పాటు సమాజంలో ఒకింత గౌరవాన్ని పొంది సంతోషంగా పదవీ విరమణ జీవితాన్ని కొనసాగే వీలుంటుందని తెలిపారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పదోన్నతుల్లో మాకు న్యాయం జరిగేలా చూడాలని మంత్రిని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ హెడ్‌కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బి.మోహన్, ప్రధాన కార్యదర్శి బిజి రాజగోపాల్, ట్రెజరర్ జి.సునీత, అసోసియేట్ ప్రెసిడెంట్ బి.రమేష్‌రెడ్డి, జాయింట్ సెక్రటరి హెచ్.నాగరాజు, బి.వెంకటసుబ్బయ్య, వైస్ ప్రెసిడెంట్ కళ్యాణి, అసోసియేషంట్ ప్రెసిడెంట్ ఎస్.రమేష్‌రెడ్డి, ప్రచార కార్యదర్శి వి.జగదీష్, పాల్గొన్నారు.

# నూతన మద్య విధానంతో ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట

## - నూతన ఐఎంఎఫ్ఎల్ డిపో గోడౌన్ ప్రారంభోత్సవంలో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** నూతన మద్య విధానం ద్వారా ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ నాణ్యమైన మద్యాన్ని అందిస్తున్నామని రాష్ట్ర ఎక్సైజ్, గనులు భూగర్భ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. గురువారం ఉదయం అనంతపురం రూరల్ మండలంలోని సోముల దొడ్డి గ్రామంలో నూతనంగా 11.10 కోట్ల రూపాయలతో నిర్మించిన ఐ ఎం ఎఫ్ ఎల్ డిపో గోడౌన్ ను రాప్తాడు,అనంతపురం, మడకశిర, సింగనమల ఎమ్మెల్యేలు పరిటాల సునీత దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ ఎమ్మెస్ రాజు బండారు శ్రావణి శ్రీ, జి.ఏ.డి (పొలిటికల్) , రెవెన్యూ (ఎక్సైజ్) శాఖల ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ ముఖేష్ కుమార్ మీనా ఏపీ.ఎస్.బి సి లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ , డిస్టలరీస్, బ్రేవరీస్ కమిషనర్ నిశాంత్ కుమార్ ఐ.ఏ.ఎస్ , రాష్ట్ర ఎన్ఫోర్స్మెంట్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ ,జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ లతో కలిసి ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సబ్ కమిటీని వేసుకొని ఆరు రాష్ట్రాలను పరిశీలించి నూతన మద్యం పాలసీని తీసుకొచ్చామన్నారు. తద్వారా ఒకవైపు ప్రజల ఆరోగ్యానికి పెద్దపేట వేస్తూ, నాణ్యమైన మద్యాన్ని సరఫరా చేస్తున్నామన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 29 డిపోలు ఉన్నాయని ,నేడు రు. 11.10 కోట్ల రూపాయలతో నిర్మించిన ఐ ఎం ఎఫ్ ఎల్ డిపో 30వ గోడౌన్ ను సాంకేతికతను జోడించి అత్యంత ఆధునికంగా నిర్మించడం జరిగిందన్నారు.రాష్ట్రంలో అత్యంత పారదర్శకంగా 3500 మద్యం దుకాణాల కేటాయింపు చేపట్టామని, మద్యం దుకాణాల కేటాయింపు కోసం 90 వేల దరఖాస్తులు అందాయని,దరఖాస్తుల ఫీజు ద్వారా సుమారు1800 కోట్ల రూపాయల ఆదాయం వచ్చిందన్నారు. గోదాము నుంచి వెళ్లే ప్రతి స్టాకు వాహనాన్ని ట్రాక్ చేస్తున్నామన్నారు.వాహనం గోదాం నుంచి దుకాణం వద్దకు వెళ్లే వరకు పర్యవేక్షణ పెట్టే వ్యవస్థ తెచ్చామన్నారు. సరిహద్దు రాష్ట్రాల నుంచి వచ్చే అక్రమ మద్యాన్ని అరికట్టడం ద్వారా రాష్ట్రంలో30 నుండి 40 శాతం అమ్మకాలు పెరిగాయన్నారు.మద్యం దుకాణాల్లో డిజిటల్ చెల్లింపులను అమలు చేస్తున్నామన్నారు.మద్యం దుకాణాలు నిర్వహిస్తున్న వారు ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తే మొదటిసారి అయితే అయిదు లక్షలు రూపాయలు కాంపౌండ్ను వసూలు చేయడం జరుగుతున్నదని, రెండవసారి ఇలాంటి చర్యలకు పాల్పడితే ఆషాపుల లైసెన్సు లనురద్దు చేయడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం ఎక్సైజ్ శాఖను పూర్తిగా నిర్వీర్యం చేసిందని, సెబ్ ను 70% ఎక్సైజ్ సిబ్బందితో ఏర్పాటు చేసి ఎన్ఫోర్స్మెంట్ లేకుండా చేశారన్నారు.అప్పటివరకు ఉన్న ప్రముఖ బ్రాండ్లను షాపుల్లో ఉంచకుండా కొత్త కొత్త పేర్లతో నాసిరకం మద్యాన్ని సరఫరా చేశారన్నారు. ప్రభుత్వం ఏర్పడ్డాక సెబ్ ను రద్దుచేసి పూర్వం లాగానే ఎక్సైజ్ శాఖను ఒకటిగా చేశామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తో మాట్లాడి ఎక్సైజ్ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేస్తామన్నారు. రాష్ట్రంలో 29 మద్యం డిపోలు ఉండగా వైసీపీ ప్రభుత్వంలో 10 మద్యం డిపోల ఆదాయాన్ని తాకట్టు పెట్టి రూ.23 వేల కోట్ల రుణం తీసుకున్నారన్నారు.గత ప్రభుత్వంలోజరిగిన మద్యం కొనుగోళ్ల అక్రమాలన్నీ వెలికి తీస్తున్నామని, మద్యం అక్రమాలను నిగ్గుతేల్చ డానికి సిట్ ను ఏర్పాటు చేశామని, మద్యం స్కాం లో బాధ్యులైన వారు ఎవరూ తప్పించుకోలేరని వారందరిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమం అనంతరం మంత్రి హమాలీలకు యూనిఫామ్ లను పంపిణీ చేసి, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి నూతన గోడౌన్ ఆవరణంలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ అనసూయ దేవి, ఏపీ.ఎస్.బి సి లిమిటెడ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రవణ్ కుమార్, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య, అసిస్టెంట్ కమిషనర్ మునుస్వామి,ఎక్సైజ్ సూపరింటెండెంట్ డి.రామ్మోహన్ రెడ్డి, అనంతపురం ఆర్డీవో కేశవ నాయుడు, ఎక్సైజ్ అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక బాధ్యతతో విధులు నిర్వర్తించండి

## - ఉపాధ్యాయులకు సూచించిన విప్ కాలవ



రాయదుర్గం, మేజర్ న్యూస్: భావిభారత పౌరులను తీర్చిదిద్దే ఉపాధ్యాయ వృత్తిలో స్థిరపడిన ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్న వసతులను సద్వినియోగం చేసుకుని, సామాజిక బాధ్యతతో విధులు నిర్వర్తించాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఉపాధ్యాయులకు సూచించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో పాఠశాల విద్యావ్యవస్థ పునర్నిర్మాణంపై గురువారం ఆయన ఉపాధ్యాయులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులపై నాకు అపారమైన గౌరవం ఉందని గుర్తు చేశారు. ఎలాంటి పొరపొచ్చాలు లేకుండా ఓ కుటుంబ వాతావరణంలో ఉన్నత ప్రమాణాల దిశగా పయనిద్దాం అన్నారు. మానవ సేవే మాధవ సేవగా భావించి ఆర్డీటీ విన్సెంట్ ఫెర్రర్ ఈ ప్రాంతాభివృద్ధికి కృషి చేసి పేద ప్రజల గుండెల్లో " ఫాదర్" గా చిరస్థాయిగా నిలబడి పోయాడన్నారు. ఎంతో ధృఢ సంకల్పం, పట్టుదలతో వేలమందికి ఉపయోగపడేలా సేవలందించి స్ఫూర్తి ప్రదాతగా నిలిచారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే వారంతా పేదింటి పిల్లలేనన్నారు. ఫాదర్ ఫెరర్ ను ఆదర్శంగా తీసుకుని పేద పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని ఆయన ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేకాధికారి (డీఎల్డీఓ) నాగేశ్వర రావు, ఎంపీడీఓ కొండన్న, ఎంఈఓలు నాగమణి, వెంకటరమేష్ తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామికి ఆహ్వానం

మడకశిర మేజర్ న్యూస్: మండల పరిధిలోని గౌడనల్లి పంచాయితీ జిమ్మానిపల్లి గ్రామంలో ప్రసిద్ధి చెందిన లక్ష్మీ నిడిమా మిడమ్మ దేవి 38వ వార్షికోత్సవ కార్యక్రమానికి హాజరుకావాలని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిని గ్రామ ప్రజలు ఆహ్వానించారు. స్థానిక పట్టణంలోని బాలాజీ నగర్ లో ఉన్న తెదేపా కార్యాలయం వద్ద గురువారం వారు గుండుమల తిప్పే స్వామికి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో జమ్మానిపల్లి, తురకవాండ్ల పల్లి,,గౌడన హళ్లి గ్రామస్తులు పాల్గొన్నారు.





## రైతులు పండించిన పంటలను ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసేలా చర్యలు తీసుకుంటాం

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల పరిధిలోని వెస్ట్ నరసాపురం, శింగనమల గ్రామాలలో శ్రీ దొన రామేశ్వర రైతు ఉత్పత్తి దారుల సంఘాలకు ఉద్యాన శాఖ ఆర్కేవివై నిధుల ద్వారా నిర్మించిన కలెక్షన్ సెంటర్ యూనిట్లను థర్డ్ పార్టీ వెరిఫికేషన్ లో బాగంగా డాక్టర్ కే.పూర్ణ చంద్రా రావు ప్రిన్సిపుల్ సైంటిస్ట్ ఇక్రిషాట్ మరియు లైజనింగ్ ఆఫీసర్ డాక్టర్ రామచంద్ర ఏడీఏ వెటర్నరీ వారు పరిశీలించారు.ఈ సందర్భంగా రైతు సంఘాల సభ్యులతో ఏఫ్ పీఓ గ్రూపు పరిధిలో ఉన్న గ్రామాలు, సభ్యుల వివరాలు వివిధ గ్రామాలలో పండించిన ఉద్యాన,వ్యవసాయ పంటలను గ్రేడింగ్ చేసుకొని ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసుకునేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పంట కోత అనంతరం మార్కెటింగ్ అనుకూలంగా నిల్వ చేసుకొనుట,పంట ఉత్పత్తుల సేకరణ, ప్రాసెసింగ్ రైతుల ఆర్థిక అభివృద్ధి బిజినెస్ ప్లానింగ్ , ప్రొక్రుమెంట్ ప్లానింగ్, డ్రైలాండ్ కల్టివేషన్ ,వాతావరణం అనుకూల దృశ్య క్రాఫ్ట్ డైవర్సిఫికేషన్ పంటల పైన మరియు డ్రోన్ ఉపయోగాలు వంటి విషయాల పైన రైతులతో చర్చించారు.ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి శైలజ , రైతు సేవా కేంద్రం సిబ్బంది ఉమాదేవి, అనూష,పవన్ కుమార్ , గ్రామ రైతులు పాల్గొన్నారు.

## నూతన ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభానికి విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే..



మడకశిర మేజర్ న్యూస్:సత్యసాయి జిల్లా మడకశిర పట్టణంలో గురువారం రోజు నూతనంగా ప్రారంభించిన సంతోష్ ఫ్యామిలీ రెస్టారెంట్ వారి ఆహ్వానం మేరకు మడకశిర నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే ఈరన్న,ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు అనంతరం ఈరన్నకు రెస్టారెంట్ యజమాని మరియు సిబ్బంది శాలువా కప్పి సన్మానించారు.ఆయనతో పాటు మాజీ ఎంపీపీ, ఆదినారాయణ, తాలూకా రైతు సంఘం అధ్యక్షులు,రాజగోపాల్,నరసెగౌడ,మాజీ చైర్మన్ ప్రకాష్,మరియు ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గరుడ వాహనంపై శ్రీవారు



తాడిమర్రి ,మేజర్ న్యూస్ బీ మండల కేంద్రంలో బ్రహ్మాండ నాయకుడు శ్రీ లక్ష్మి తారవ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో ఐదో రోజు గురు వారం రాత్రి స్వామివారికి గరుడసేవ నిర్వహించారు. ఉభయ దేవేరులతో స్వామి గరుత్మంతుడిని అధిరోహించి.. మాడవీధుల్లో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. గరుడ వాహనంపై స్వామివారు విశేష ఆభరణాలతో అలంకృతుడై, గజమాలలు, ముంతిమడుగు నాగ లింగమయ్య కుటుభం నుంచి వచ్చిన గరుడ మాలలను ధరించి భక్తుల్ని కరుణించారు. గరుడ వాహనంలో విహరించే స్వామిని చూసి తరించడానికి వందలాది భక్తులు తరలి రావడంతో.. కలియుగ వైకుంఠం లాగా భక్తజన సంద్రమైంది. వందలాది మంది భక్తులతో భక్త సాగరాన్ని తలపించింది. గోవిందా.. గోవిందా అనే నినాదాలతో ప్రతి ధ్వనించింది. ఆ గరుడ వాహనంపై మాడ వీధుల్లో విహరిస్తున్న శ్రీవారిని దర్శించుకొని తరించారు , ఈ సందర్భంగా ఆలయ పురోహితులుమాట్లాడుతూ గరుడ వాహనంపై ఉన్న స్వామివారిని దర్శించడం ద్వారా సర్వదోష శాంతి, దివ్యమైన జ్ఞానం కలుగుతుందని ప్రశస్తి. సమస్త వాహనాలలో సర్వశ్రేష్ఠమైన గరుడవాహనంపై ఉన్న స్వామిని దర్శిస్తే, స్వర్గం ప్రాప్తించి, ఇహపరమైన ఈతిబాధల నుంచి ఉపశమనం లభిస్తుంది. అని తెలిపారు . పూజ దాతలు ముంటి మడుగు లక్ష్మీనారాయణ , కిషోర్. ముంటి మడుగు శ్రీనివాసులు బార్య వాణి పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి కానుక సమర్పించారు. ప్రత్యేక పూజలు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్నారు

**- యునైటెడ్ జేఏసీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు**

**- వక్ఫ్ బోర్డ్ సవరణ చట్టాన్ని పూర్తిగా ఉపసంహరించుకోవాలని డిమాండ్**




**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని టవర్ క్లాక్ వద్ద యునైటెడ్ జేఏసీ ఆధ్వర్యంలో గురువారం ఉదయం జేఏసీ కార్యాచరణలో భాగంగా రిలే నిరాహార దీక్షల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాసే విధంగా కేంద్ర ప్రభుత్వ వ్యవహరిస్తున్న తీరును పూర్తిగా తప్పు పట్టారు. వక్ఫ్ బోర్డ్ సవరణ చట్టం ని బలవంతంగా ముస్లింలపై రుద్దేందుకు చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టే దిశగా దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనలు కొనసాగుతున్నాయని వారు స్పష్టం చేశారు. ఇందులో భాగంగా అనంతపురం యునైటెడ్ జేఏసీ ప్రత్యేకమైన కార్యాచరణతో ముందుకు వెళుతోందని పిలుపునిచ్చారు. రాజ్యాంగం తమ అధికరణలో భాగంగా దేశ పౌరులకు మత స్వాతంత్రాన్ని కల్పించిందని దానిని హరించేందుకు బిజెపి ఇస్తాను సారంగా వ్యవహరిస్తుందని వారు మండిపడ్డారు. రాజకీయ పందెంలో పావులుగా వాడుకునేందుకు కుట్రలతో వ్యవహరిస్తున్న ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. బిజెపి కాళ్లపై నిలబడి వ్యతిరేకంగా ఎలా వ్యవహరిస్తారని తెలుగుదేశం జనసేన పార్టీలపై మండిపడ్డారు. వక్ఫ్ బోర్డ్ చట్టాన్ని రాష్ట్రంలో అమలు చేయమని ధైర్యంగా చెప్పే దమ్ము ప్రస్తుత రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వానికి ఉందా అంటూ ప్రశ్నించారు. రాష్ట్రంలోని ముస్లింలకు చట్టానికి లోబడి రాష్ట్రంలో అమలు చేయమని ధైర్యంగా చెప్పే దమ్ము ఉందా అంటూ ప్రశ్నించారు. సనాతన ధర్మం పేరుతో మతాన్ని బలవంతంగా రుద్దేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని వాటిని అన్ని వర్గాల ప్రజలు పూర్తిగా వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. రిలే నిరాహార దీక్షలను మానవ హక్కుల సంఘం నాయకులు రిటైర్డ్ ప్రొఫెసర్ చంద్రశేఖర్ ప్రారంభించారు. దీక్షలకు కూర్చున్న వారికి ఆయన పూల మాలలు వేసి దీక్షను ప్రారంభింపజేశారు. ఈ సందర్భంగా దీక్షా శిబిరంలో జిల్లా మాజీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ కాగజ్ ఘర్ రిజ్వాన్, కార్పొరేటర్ రహంతుల్లా, గోల్డ్ భాష, సూఫీ ఖాజా, సిపిఎం వలి మానవ హక్కుల జాకీర్ ఇండికా జాకీర్ జమాతే ఇస్లామీ నవాజ్ వైసీపీ నాయకులు దాదా కలందర్, ఆసిఫ్, మౌలానా ఉమర్ నద్వి లు దీక్ష చేశారు. దీక్షకు సంఘీభావంగా అడ్వకేట్లు అయిదుకల్లా రవీంద్రనాథ్, షాహి, బాకే హబీబుల్లా, మానవ హక్కుల సంఘం రిటైర్డ్ ప్రొఫెసర్ చంద్రశేఖర్, రసూల్ వైఎస్సార్సీపీ నాయకులు కె.వి.రమణ, పీఆర్ఎస్ శ్రీరాములు, ఎంఐఎం అలీ ప్రజా సంఘాలు ఉదయమాలు వివిధ మసీదుల ముసవల్లీలు జమాతే ఇస్లామీ హింద్ యాసిర్, రఫీ హాజీ పీరా తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, సిపిఐ జాఫర్, నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం, మాజీ ఎమ్మెల్సీ గేయానంద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఫయాజ్, మాజీ ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీమ్, కాంగ్రెస్ నాయకులు దాదా గాంధీ, ఖాజా, వేముల నదీం, ఏ వన్ రఫీ, రియాజ్, ఇమామ్, మునిరా, టిడిపి నాయకులు తాజ్, ఐ ఎం ఎం భాష, మాజీ మున్సిపల్ చైర్మన్ నూరు మొహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన వంట గ్యాస్ , పెట్రోల్ ధరలను వెంటనే తగ్గించాలి



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ , పెట్రోల్ ధరలను వెంటనే తగ్గించాలని సిపిఎం నాయకులు నిరసన వ్యక్తం చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో గురువారం పుట్టపర్తి గణేష్ కూడలిలో ఖాళీ సిలిండర్లు నెత్తిన పెట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈ ఎస్ వెంకటేష్ ప్రాంతీయ కార్యదర్శి బ్యాళ్ళ అంజి మాట్లాడుతూ పెరిగిన గ్యాస్ ధరలను భరించలేమని సిలిండర్లను నెత్తి మీద మోస్తూ గణేష్ సర్కిల్ లో ఉన్న వినాయకని చుట్టూ ప్రదర్శిస్తూ నిరసన చేయడం జరిగిందని పేద సామాన్య మధ్యతరగతి ప్రజలకు పెనుబారం గా మారిన వంటగ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఒకే సారీ 50 రూపాయలు పెంచి ప్రజలపై పెనుబారం పడిందన్నారు. మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఐక్యంగా ప్రజలందరూ కలిసి ఉద్యమించాలని కోరారు.దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం, గ్యాస్ సిలిండర్ల పైన పెంచిన 50 రూపాయలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. బడుగు బలహీన వర్గ ప్రజలు, పేదలు మోయలేని విధంగా భారాన్ని పెంచారని, ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యవసర వస్తువుల ధరలు నిరంతరం పెరుగుతూనే ఉన్నరని, డీజిల్. పెట్రోల్ ధరలు కూడా రెండు రూపాయలు చొప్పున తగ్గించాలని, విద్యుత్ బిల్లులను విపరీతంగా పెంచుతూనే ఒకవైపు పేద బడుగు బలహీన వర్గ ప్రజలు నిలువను దోచేస్తున్నారన్నారు. పెంచిన గ్యాస్ ధరలను వెంటనే ఉపసంపరించుకోవాలని డీజిల్ ,పెట్రోల్ ,ధరలను, రెండు రూపాయలు చొప్పున తగ్గించాలని, డిమాండ్ చేశారు. ఆ విధంగా చేయని పక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పేద ప్రజలను రైతులను కార్మికులను కలుపుకొని పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కొత్తచెరువు మండల కార్యదర్శి అంకె ముత్యాలు వ్యవసాయ కార్మిక సంఘం కోశాధికారి సాకే వెంకటేష్, రమాదేవి ఐద్వా సంఘం నాయకురాలు శ్రావణి, పార్టీ సభ్యులు భాష, సరస్వతి, ప్రమీల, శిరీష, మంజుల, నూర్జహాన్, శోభ, పద్మావతి, కొల్లాయమ్మ, ఓబులమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పలు వివాహాల్లో పాల్గొన్న వైసీపీ నాయకుడు మెట్టు విశ్వ



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని పలు వివాహాల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన రాయదుర్గం వైసీపీ నియోజవర్గ సమన్వయకర్త మెట్టు గోవింద్ రెడ్డి తనయుడు మెట్టు విశ్వనాథరెడ్డి . మండలంలోని గవి సిద్దేశ్వర ఆలయంలో నందు గుత్తి ఫ్యామిలీ ఆహ్వానం మేరకు గురువారం మెట్టు విశ్వనాథరెడ్డి గుత్తి హనుమంత రెడ్డి, గుత్తి నందిని రెడ్డి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన జంటను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రవీంద్రనాథ్ రెడ్డి, బూత్ కమిటీల అధ్యక్షుడు, అంజిరెడ్డి, జిల్లా కార్యదర్శి సందీప్ పాటిల్, , వైసీపీ నాయకులు శివారెడ్డి, గవిసిద్ధ, తిమ్మారెడ్డి, మంజునాథ్, గార్మెంట్ హనుమంత్ రెడ్డి తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.



## నర్సింగ్ రంగ అభివృద్ధికి చేయూతనివ్వండి..

### రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రికి రాష్ట్ర ప్రైవేట్ నర్సింగ్ కళాశాలల కమిటీ రాష్ట్ర అధ్యక్షులు చెన్నారెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రభుదాస్, కమిటీ నాయకులు పత్తి చంద్రశేఖర్ వినతి

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ప్రజా ఆరోగ్య పరిరక్షణలో నర్సులు పోషిస్తున్న పాత్ర కీలకమైనది. కావున నర్సింగ్ రంగ అభివృద్ధికి నర్సుల సమస్యల పరిష్కారానికి సంపూర్ణ సహకారాలు అందించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రైవేట్ నర్సింగ్ కళాశాలల కమిటీ నాయకులు కోరారు. గురువారం విజయవాడలోని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రభుత్వ అధికారులు ఆంధ్రప్రదేశ్ నర్సింగ్ అసోసియేషన్ నాయకులతో సమగ్ర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింగ్ రంగంలో ఉన్న సమస్యలను ప్రస్తావిస్తూ వాటిని పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రికి రాష్ట్ర ప్రైవేట్ నర్సింగ్ కళాశాలల కమిటీ రాష్ట్ర అధ్యక్షులు చెన్నారెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రభుదాస్, కమిటీ నాయకులు పత్తి చంద్రశేఖర్ వినతి పత్రం సమర్పించారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ సానుకూలంగా స్పందిస్తూ.. నర్సుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని.. వారికి ఎలాంటి సహాయ సహకారాలు కావాల్సిన అండగా ఉంటామని.. భరోసా ఇచ్చారు.

### కురుబలను అడ్డం పెట్టుకుని

# వైకాపా నేతల శవ రాజకీయాలు

- లింగమయ్య మృతిపై తమకు బాధగా ఉందన్న కురుబలు
- లాయర్ నాగప్ప ప్రకాష్ రెడ్డి ఉచ్చులో పడొద్దు
- గడచిన ఐదేళ్లలో కురుబలపై జరిగిన దాడులపై బహిరంగ చర్చకు సిద్ధమా
- లాయర్ నాగప్పకు దీటుగా సమాధానమిచ్చిన తెదేపా కురుబ నాయకులు

రాప్తాడు మేజర్ న్యూస్ : వైకాపా నేత ప్రకాశ్ రెడ్డి మాయ మాటల ఉచ్చులో పడి పరిటాల కుటుంబం పై అవాకులు చవాకులు పేలిస్తే చూస్తూ ఊరుకోమని వైకాపా నేత లాయర్ నాగప్ప కు నియోజకవర్గ తెదేపా కురుబ నాయకులు దీటుగా సమాధానం ఇచ్చారు . పాపిరెడ్డి పల్లెలో జరిగిన ఘర్షణలో మజ్జిగ లింగమయ్య చనిపోయిన తరు వాత ఆయన మరణాన్ని వైకాపా నేతలు రాజకీయ రంగు పులిమి నియోజకవర్గంలోని కురువ సోదరులను బలి పశువులను చేసి ప్రకాష్ రెడ్డి రాజకీయ ఎరవేసి పరిటాల కుటుంబం పై విమర్శలకు కురుబలను ఉసిగొల్పారని ఇలాంటి నీచ రాజకీయాలను, శవరాజకీయాలను మానుకోవాలని వైకాపా నేతలకు నియోజకవర్గ తెదేపా కురువ నాయకులు గంగలకుంట రమణ , రాప్తాడు మండల కన్వీనర్ పంపు కొండప్ప , రామగిరి మండల కన్వీనర్ సుధాకర్ హెచ్చరించారు . వైకాపా నాయకుడు లాయర్ నాగప్ప పరిటాల కుటుంబం పై చేసిన విమర్శలకు స్థానిక తెదేపా పార్టీ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా నాయకులు గంగుల కుంట రమణ, పంపు కొండప్ప, సుధాకర్ ,బీరప్ప, మురళి , కిష్టా లు మాట్లాడుతూ ప్రకాష్ రెడ్డి పాపిరెడ్డి పల్లెలో జరిగిన కురుబ లింగమయ్య హత్యను రాజకీయం చేసి పరిటాల కుటుంబం పై బురదజల్లే ప్రయత్నం చేశారని వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డిని పాపిరెడ్డి పల్లికి రప్పించి కురువ లింగమయ్యకు ఏమి న్యాయం చేశారని ప్రశ్నించారు . పోలీసు వ్యవస్థను దూషించడానికి జగన్మోహన్ రెడ్డిని పిలిపించారా ప్రకాష్ రెడ్డి అని నిలదీశారు ,గతంలో 2019 నుండి వైకాపా నేతలు రెడ్డి సామాజిక వర్గం కురుబలపై చేసిన దాడుల గురించి నాగప్ప మర్చిపోయావా మహిళ అని చూడకుండా యాలేరులో వైకాపా నాయకులు జుట్టు కత్తిరించి హత్యాయత్నానికి పాల్పడ్డారు , మల్లెని పల్లెలో కురువులపై రెడ్లు దాడికి పాల్పడ్డారు ,పెద్దకోట్లలో కురుబ



కులస్తుడు రైతు కన్నయ్య పొలంలో మోటారు ధ్వంసం చేసిచెట్లను నరికి వేశారు ,ఇలాంటి ఘటనలు చాలా జరిగాయని మండల కన్వీన అమర్నాథ్ రెడ్డి గొర్రెలు తోటలోకి వెళ్లి మేశాయని గొర్రెల మందనే అతని కాంపౌండ్లకు తోలుకోవడం నీకు తెలియదా అని నాగప్పను ప్రశ్నించారు , ప్రకాశ్ రెడ్డి కి కురుబలపై కపట ప్రేమ ఉన్నదని నియోజకవర్గంలో ముగ్గురుకురుబ జడ్పీటీసీలు ఒక ఎంపీపీ ఉన్న వారిని ఆర్థికంగా ఎదగనీయకుండా అనగదొక్కారని ప్రకాష్ రెడ్డిని ప్రశ్నించారు . 2019లో లాయర్ నాగప్ప తెదేపా నుంచి వైకాపాలకు వచ్చి ఐదు సంవత్సరాలు ప్రకాష్ రెడ్డి వెంట తిరిగి నాకు ప్రకాష్ రెడ్డి ఏమి న్యాయం చేయలేదు అని బహిరంగంగా ప్రకాశ్ రెడ్డి ని దూషించిన నాగప్ప నేడు ప్రకాష్ రెడ్డి మాయమాటలకు పరిటాల కుటుంబంపై విమర్శలు చేయడం సరి కాదని హెచ్చరించారు నియోజకవర్గంలో కురుమలకు ధైర్యాన్ని ఇచ్చిన కుటుంబం పరిటాల కుటుంబమని గతంలో పరిటాల రవి లేకుంటే రామగిరి మండలంలో గొర్రెలు మేపుకోవడానికి కూడా వెళ్లే పరిస్థితి లేదని పెద్దలు చెబుతూ ఉండేవారని తెలిపారు అలాంటి కుటుంబం పై విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీలర్లు నరేంద్ర గంగాధర తదితరులు పాల్గొన్నారు .